# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 15, మార్చి 2024 16 పేజీలు


## లాభాల బాటలో ఆర్టీసీ



- మూడు నెలల్లో 14 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం
- ఆధునాతన బస్టాండ్లుగా మంథని, మహాదేవపూర్, కాళేశ్వరం
- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త: గత ప్రభుత్వం ఆర్టీసీని నష్టాల్లో ముంచి కార్మికులను అన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందన్నారు.

2లో...

## సమయపాలనలేని పంచాయతీ కార్యదర్శులు



2 లో..

- కారోబార్ల పై పని భారం వేస్తున్న వైనం
- డీఎస్ఆర్‌లో సిబ్బందితో తీసిన ఫోటోల అప్‌లోడ్
- అధికారులను బొల్తా కొట్టిస్తున్న చర్యలేవి
- మధ్యహ్నం పూటనే ఇంటికి పయనం
- కుంటుపడుతున్న గ్రామాభివృద్ధి పనులు
- స్థానికంగా లేకున్నా చర్యలు శూన్యం
- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి దృష్టి సారించాలంటున్న ప్రజలు

కోనరావుపేట,ప్రభాతవార్త: ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు నిలుస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారులకు చేరేందుకు పంచాయతీ కార్యదర్శులు ముఖ్య భూమిక పోషించాలి. నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, వారి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. గ్రామాల్లో జరగాల్సిన గ్రామాభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. ఫిబ్రవరి 1న గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవి కాలం ముగిసినప్పటి నుంచి కార్యదర్శులు విధులు ఇష్టారాజ్యంగా తయారైంది.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం



- పార్టీలకతీతంగా పనిచేస్తా - తాగు, సాగునీటి ఇబ్బందులు తీరుస్తా
- విద్యకు సర్కారు అధిక ప్రాధాన్యం
- వైద్య పరంగా 24 గంటల పాటు అందుబాటులో ఉంటాం
- బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- సైదాపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: పార్టీలకతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నానని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గ్రామాల్లో తాగుఈనటికి ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందుకు నిధులు మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని పేర్కొన్నారు.

2లో...

## ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త: ఎన్నికల విధులను నిజాయితీగా నిష్పక్షతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎన్నికల అధకారి అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశించారు.

9 లో..



## అవినీతిమయంలో హుజురాబాద్ డివిజన్



2లో...

వారం రోజుల్లో.. జైలుకు వెళ్లిన ముగ్గురు ఎమ్మార్వోలు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో అధికారాన్ని అడ్డుపెట్టుకుని.. అక్రమ మార్గాలలో అందినంతగా దోచుకుని, రానున్న తరాలకు కూడబెడుతున్నారంటే.. ఈ ముగ్గురు రెవెన్యూ అధికారులు మన కరీంనగర్ జిల్లాకే మచ్చ తెచ్చారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు




జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.

16లో...

# సమయపాలనలేని పంచాయతీ కార్యదర్శులు




మొదటి పేజి తురువాయి..

ఇష్టం వచ్చినప్పుడు వస్తూ, ఇష్టం వచ్చినట్లు వెళ్లిపోతున్నారనే ఆపవాదు గ్రామాల్లో నెలకొంది. ప్రత్యేక అధికారుల పాలన అందుబాటులోకి రావడంతో, కార్యదర్శులు సమయ పాలన పాటించకుండా పోతున్నారు. ఎందుకంటే ప్రత్యేక అధికారులు కేవలం కార్యదర్శులకు కలిసి వెళ్లడం, వారి పర్యవేక్షణ కరువు కావడం, కార్యదర్శుల పైనే ఆధారపడడంతో ఇష్టారీతిన విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు సాగుతున్నప్పటికి, కోనరావుపేట మండలం 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో కొందరు గ్రామ పంచాయతీ కార్యదర్శులు సక్రమంగా విధులు నిర్వహిస్తున్నప్పటికి, మెజార్టీ కార్యదర్శులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారు. వట్టిమల్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి మాత్రమే స్థానికంగా ఉంటూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైనా సేవలందిస్తుంది. తమిగితా వారంత స్థానికంగా ఉండకుండా సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ పట్టణాల నుంచి గ్రామాలకు రాకపోకల సాగిస్తున్నారు. ఉదయం 10 గంటల వరకు గ్రామ పంచాయతీ కార్యాలయానికి రావడం లేదనీ, మధ్యహ్నం 12 గంటలకే వెళ్లిపోతున్నారని, ఏదైనా సమస్య, పని ఉండి కార్యాలయానికి వెళ్లితే కలెక్టరేట్‌లో కానీ ఎంపీడీవో ఆఫీస్‌లో మీటింగ్ ఉందనీ ప్రజలకు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రతి రోజు గ్రామ పంచాయతీకి 7.30లకు వచ్చిన కార్యదర్శులు శానిటేషన్ పనులు చేయిస్తున్న ప్రదేశం నుంచి తీసిన ఫొటోలను డీఎస్ఆర్(డైలీ శానిటేషన్ రిపోర్ట్)లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. కానీ ఆ నియమాలను పట్టించుకోకుండా పంచాయతీ సిబ్బంది లేదా కారోబార్లతో ఫొటోలు తీయించి, వాటిని అప్‌లోడ్ చేసి ఉన్నతాధికారులను బొల్తా కొట్టిస్తున్నారు. ఇదంతా గమనించిన ఉన్నతాధికారులు కార్యదర్శుల పనితీరును మందలించిన పట్టించుకోకపోవడం విశేషం. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం చూపితేనే కార్యదర్శులు మీద మంచి అభిప్రాయం కలుగుతోంది. కానీ వారు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా, సమయ పాలన పట్టించుకోకుండా ఉండడంతో ప్రజల్లో నమ్మకం సన్నగిల్లేలా వ్యవహరిస్తున్నారు. అయితే ప్రభుత్వం గ్రామాల్లో ఈ నెల 31 లోపు వంద శాతం పన్నులను వసూళ్లు చేయాలని ఖచ్చితమైనా ఆదేశాలను జారీ చేసింది. గ్రామాల్లో పన్నుల వసూళ్లకు అధికారులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్లాలంటే పలువురు కార్యదర్శులు పన్నుల వసూళ్లలో అలసత్వం వహిస్తున్నారు. ఇదే తీరు వారు కొనసాగిస్తే, మార్చి 31లోపు పన్నల వసూలు సాధ్యం కావడం అనుమానంగా ఉంది. ప్రతి రోజూ ఉదయం వేళల్లో గ్రామాల్లో సిబ్బందితో ఇంటింటికీ తిరుగుతూ పన్నుల వసూళ్లు చేయాల్సి ఉండగా, కొందరైతే సమయపాలన పాటించకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో పన్నులు వసూళ్లలో జాప్యం చోటు చేసుకుంటుంది. కాగా కారోబార్లు, సిబ్బందితో ఇంటింటికి పంపిస్తే, పన్నులు వసూలు సాధ్యం కాదు. ఈ నెల 31 లోపు పన్నుల వసూళ్లు సాధ్యమయ్యేనా అనే సందేహం ఉన్నతాధికారుల్లో సైతం అనుమానం కలిగిస్తుంది.

**కార్యదర్శుల పనితీరు మెరుగుపరుచుకోవాలి: జోగం రాజు, ఎంపీవో కోనరావుపేట**



పంచాయతీ కార్యదర్శులు పనితీరును మరింతా మెరుగుపరుచుకోవాలి. మండలంలో కార్యదర్శులు సమయపాలన పాటించకుండా, సిబ్బంది తీసిన ఫొటోలు డీఎస్ఆర్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చింది. ప్రతి ఒక్క కార్యదర్శి, స్థానికంగా ఉంటూ సమయపాలన పాటించాల్సిందే. పన్నుల వసూళ్లు, పారిశుధ్య నిర్వహణ పై నిర్లక్ష్యం వహిస్తే శాఖపరంగా చర్యలు తప్పవు. వేసవి కాలంలో తాగు నీటి సమస్య ఎత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలి.

# ఆవినీతిమయంలో హుజురాబాద్ డివిజన్

మొదటి పేజి తురువాయి..

వారం రోజుల క్రితం హుజురాబాద్ డివిజన్ పరిదిలోని వీణవంక మండల తహసిల్దార్ తిరుమల్ రావు భూమి రిజిస్ట్రేషన్‌లో నిబంధనలను ఉల్లఘించి, అమెరికాలో ఉన్న భూమి పట్టాదారుకు సంబంధం లేకుండానే ప్రత్యేక్షంగా భూ విక్రయాలకు ధరణీలో మెస్సేజ్ పంపి ఓటిపి ద్వారా వీణవంక తహసిల్దార్ ధరణీలో పేరు మార్పిడి చేసిన సంఘటనపై రైతులు ఫిర్యాదు చేయగా, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తక్షణమే చర్యలు తీసుకుని, తహసిల్దార్ తిరుమల్‌రావును జైలుకు పంపగా, ఆయనతో పాటు ధరణీ ఆపరేటర్, కార్యలయంలోని 12 మంది సిబ్బందిని జిల్లాలోని నలుమూలాలకు బదిలీ చేసిన సంఘటన జిల్లా వ్యాప్తంగా సంచలనం రేపింది. కరీంనగర్ పట్టణ సమీపంలోని కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మ్యూటేషన్ సంఘటనలో గజ్వేల్ తహసిల్దార్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్టు చేసారు. కొత్తపల్లిలో తహసిల్దార్‌గా పనిచేసిన శ్రీనివాస్ ఇక్కడ చేసిన భూదందాలు అన్ని.. ఇన్ని కావు. ఇదిఇలా ఉండగా, జమ్మికుంట తహసిల్దార్‌గా ఎనిమిది మాసాల క్రితం జమ్మికుంట మరకాల రజని గతంలో పనిచేసిన వరంగల్, హన్మకొండ జిల్లాల పరిధిలో విదులు నిర్వర్తించిన సమయంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని కొట్లాది రూపాయలు ఆస్తులను కూడబెట్టిందని, పలువురి ఫిర్యాదుల మేరకు కరీంనగర్ ఎసిబి అధికారి మార్తండరావు, రెండు బృందాలు బుధవారం ఏకకాలంలో సుబేదారి కెఎల్ఎన్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న ఆమె బంధువులు, స్నేహితులు ఉంటున్న ఇండ్లలో ఏకకాలంలో దాడులు చేసింది. ఈ దాడులలో 13కోట్ల 20లక్షల ఆస్తులు ఉన్నట్లు, 1కిలో 400 గ్రాముల బంగారు అభరణాలు, లక్ష 40వేల రూపాయల నగదు, అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రజనికి ఉన్న 21 ఇండ్ల స్థలాలు, 7 ఎకరాల భూమి ఓపెన్ మార్కెట్‌లో సుమారు 25కోట్ల రూపాయల మేర ఉంటుందని అధికారులు వాపోతున్నారు. జమ్మికుంటలో రజని పనిచేసిన 8నెలల కాలంలో ఆమె చేసిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌లు, మ్యూటేషన్ డాక్యుమెంట్లపై సమగ్ర విచారణ జరపాలని ఈ ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు. రజనిని ఎసిబి అధికారులు అరెస్టు చేసి బుధవారం రాత్రి



కరీంనగర్ కోర్టులో హాజరపర్చగా, ఆమెను 14రోజుల రిమాండ్ విదించారు. కరీంనగర్ జిల్లాలో రెవెన్యూ శాఖలో జరుగుతున్న అక్రమాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని హుజురాబాద్ డివిజన్‌లోని రైతాంగం డిమాండ్ చేస్తున్నారు. ఒక్క జమ్మికుంట రెవెన్యూ కార్యాలయంలోనే పలు సర్వే నెంబర్‌లలో తహసిల్దార్‌లకు సంబంధం లేకుండా రెవెన్యూ సిబ్బంది సుమారు 300పై చిలుకు పోజిషన్ సర్టిఫికెట్లు ఇతర ప్రాంతాల వారికి జమ్మికుంట తహసిల్ కార్యాలయం నుండి 50వేల రూపాయలు ఒకటి చొప్పున అమ్ముకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే కొన్ని పొజిషన్ సర్టిఫికెట్లు మార్కెట్‌లో ప్రత్యేక్షమై అయ్యాయి. ప్రభుత్వ భూములను ఆపుకున్న కొందరు వ్యక్తులు ఈ నకిలీ పోజిషన్ సర్టిఫికెట్లను అంటకంటి వక్రమార్గంలో స్వాధీనం చేసుకుని, ఇతర ప్రాంతాల వారికి అమ్ముకుంటున్నట్లు తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికి జమ్మికుంట మండల పరిధిలో గూడులేని నిరుపేదలకు అర్హులైన వారికి ప్రభుత్వ భూములు అందజేయాలే తప్ప వైట్‌కాలర్ నేరాలకు పాల్పడే వ్యక్తులకు ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ భూములను అంటగట్టదని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.







# లాభాల బాటలో ఆర్టీసీ


మొదటి పేజి తురువాయి..

బుధవారం అర్ధరాత్రి మంథని బస్టాండ్‌లో నూతనంగా మంథని నుండి హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్ రాజధాని బస్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని బస్‌డిపోకు రాజధాని బస్‌సౌకర్యం కల్పించాలని కోరిన వెంటనే రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్ బస్‌ను కేటాయించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని పూరి_గా నిర్వీర్యం చేసిందని ఆయన అన్నారు. తాము ఇచ్చిన ఆరుగ్యారెంటీ పథకాల్లో బాగంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తామని చెప్పి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న మహిళల కోసం ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించామన్నారు. అదేవిధంగా మూడు నెలల్లోనే 14కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా చేశారని ఆయన అన్నారు. అదేవిధంగా ఆర్టీసీలో ఆక్యుపెక్చర్ పెంచటం జరిగిందన్నారు. మంథని నియోజకవర్గంలోని మంథని, మహాదేవపూర్, కాటారం బస్‌స్టేషన్లను ఆధునతాన బస్‌స్టేషన్లుగా మార్చనున్నామని దీని కోసం అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసేవిధంగా కృషిచేస్తామన్నారు. మంథని బస్‌స్టేషన్, బస్‌డిపో ప్రాంగణం అందంగా ఉండేవిధంగా అభివృద్ధి చేస్తామని మరికొన్ని ప్లాట్‌ఫారాలు పెంచి పచ్చదనం ఉట్టిపడేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1000బస్సులను కొత్తగా తీసుకరావటం జరిగిందని మంథని డిపోకు కూడ త్వరలో మరిన్ని కొత్త బస్సులు వస్తాయన్నారు. మంథనికి మంజూరైన రాజధాని బస్సును ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడి వినోద్‌కుమార్, ఆర్ఎం సుచరిత, డిఎం రాజశేఖరం, మండల కాంగ్రెస్ అద్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఆజీంఖాన్, జనగామ నర్సింగరావు, కుడుదుల వెంకన్న, రవితేజగౌడ్, యెల్లంకి వంశీ, రాంరాజశేఖర్, పెంటరి రాజు, మార్వాక నిహారికతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

మొదటి పేజి తురువాయి..

గురువారం సైదాపూర్ మండలం వెన్కపల్లి గ్రామంలో మండలానికి సంబంధించి దాదాపు రూ.1కోటితో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి శంకుస్థాపన చేశారు. అమ్మన గుర్తి గ్రామంలో రూ.2కోట్లతో చేపట్టనున్న 33/11 కేవి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అంతకుముందు వెన్కపల్లిలో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో తాగునీటి కోసం ఏ ఒక్కరు ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం దాదాపు మూడున్నర కోట్లు మంజూరు చేయించానని పేర్కొన్నారు. రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా చూస్తానని తెలిపారు. విద్యకు సీఎం రవేంత్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని, పాఠశాలల సమాగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్లు, టాయిలెట్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా సేవలందించేందుకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో ప్రధానంగా ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం నిరంతరం శ్రమిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. పాఠశాలల్లో ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించామని చెప్పారు. ఆయా గ్రామాల్లో మంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమ్మన గుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని ఇచ్చిన కాయిత యాదగిరి రెడ్డిని మంత్రి ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈ అమరేంద్ర, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, ఎంపీటీసీలు జంపాల సంతోష్, లంక దాసరి అరుణ, ఓదెలు, చాంద్ పాషా, మల్లేశం, ఎంపీడీవో యాదగిరి, తహసిల్దార్ మంజుల, నాయకులు సుధాకర్, గుండారపు శ్రీనివాస్, కిష్టయ్య భాస్కర్ రెడ్డి, రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# వన్య ప్రాణుల కోసం పంట పొలాల వద్ద విద్యుత్ షాక్

**రామన్నపేట అటవీ ప్రాంతంలో వందకు పైగా కోతుల మృతి**
**రహస్యంగా తరలించి ఖననం చేసిన వేటగాళ్లు**



చందుర్తి, ప్రభాతవార్త.

పంట పొలాల వద్ద వన్య ప్రాణుల కోసం వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి వందకు పైగాకోతులు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం రామన్నపేట అటవీ ప్రాంతంలో చోటు చేసుకుంది. ఇట్టి కలేబరాలను రహస్యంగా ఒక ట్రాక్టర్లో తరలించి అటవీ ప్రాంతంలో ఖననం చేయగా, రెండు దుప్పులు మృత్యువాత పడగా, వాటిని విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొందరు వేటగాళ్లు అటవీ ప్రాంతంలోని మన్నేరు బోరు గుట్ట లొద్ది సమీపంలో వన్య ప్రాణులను వేటాడేందుకు పంట పలాల చుట్టూ విద్యుత్ తీగలను అమర్చారు. మూడు రోజుల క్రితం ఓ రైతు పొలం వద్ద వన్యప్రాణుల కోసం ఏర్పాటు చేసిన విద్యుత్ తీగ తగిలి వందకు పైగా కోతులు మృత్యువాత పడటంతో కోతుల కళేబరాలను అటవీ ప్రాంతంలోని ఉపాధి హామీ పనుల్లో భాగంగా తీసిన కందకాల్లో ఖననం చేసినట్లు, అలాగే రెండు దుప్పుల మాంసం విక్రయించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. రెండు రోజుల నుంచి కోతుల మృత్యువాత పట్ల గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. రామన్నపేట గ్రామంలో గత రెండు నెలల క్రితం పంట పొలం వద్ద విద్యుత్ శాఖతో ఓ రైతు తీవ్రంగా గాయపడ్డ విషయం కూడా తెలిసిందే. వన్యప్రాణుల వేట కోసం వేటగాళ్లు విద్యుత్ తీగలతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విషయమైన అటవీ శాఖ అధికారులను వివరణ కోరగా, ఈ సంఘటనపై విచారణ నిర్వహిస్తామని అన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గురువారం హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి ఆధ్వర్యంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదిరిక నిర్మూలన కోసం 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, బలహీన వర్గాలను గుర్తించినందుకు సిఎం రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లకు జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసబోజుల వెంకన్న, పూదరి రేణుక శివ కుమార్ గౌడ్, సుంకరి రమేష్, ఎగ్గని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి. సజ్జు, ఎండి. ఇమ్రాన్, ప్రశాంత్, దొడ్డే నవీన్, మంద అశోక్, సూర్య, రవి, సురేష్, బండి మల్లయ్య, పాపిరెడ్డి, సాంబయ్య, శ్యాం సుందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి కుర్మ, ముదిరాజ్ సంఘాల కులస్థుల చేరిక

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన కుర్మ కులస్తులు అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నేతలు అయిన కర్ర గురువా రెడ్డి, కర్ర రాంగోపాల్ రెడ్డి, కర్ర విశ్వనాథ్ రెడ్డిల ఆధ్వర్యంలో 35 మంది అదే గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ చేరేందుకు వచ్చిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదే విధంగా మండలంలోని కోర్కల్, గంగారం, ఎలబాక గ్రామాల నుండి ముదిరాజ్ కుల సంఘాల నేతలు చేరేందుకు ఆ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయగా ప్రణవ్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కర్ర భగవాన్ రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, సతీష్ గౌడ్, నల్ల కొండల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి, గట్టయ్య, శ్రీపతి రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బుడిగే భీరయ్య, అడిగొప్పుల సంపత్, బిక్షపతి, కర్ర రామ్ గోపాల్ రెడ్డి, కర్ర విశ్వానాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, బైపాల్ రెడ్డి, పైడి కుమార్, అనిల్ రెడ్డి, జడల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవిఎ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



జగిత్యాల అగ్రికల్చర్,ప్రభాతవార్త :

పశువైద్య పశు సంవర్ధక శాఖ తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నియన్స్ అసోసియేషన్ 2024 డైరీ గురువారం జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ అధికారి కె.వేణుగోపాల్‌రావు జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బోనగిరి నరేష్ చేతుల మీదుగా ఆవిష్కరించబడింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఉపాధ్యాక్షులు మహమ్మద్ ఆజాంఖాన్ దైవ వీణా సురేఖ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎలిగేటి రవీందర్ ఉపాధ్యాక్షులు ఆనందం,ఆఫీస్ సెక్రటరీ రాజకుమార్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాజేంధర్‌రెడ్డి,కార్యదర్శి మనీషా పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## శాశ్వత రక్త దాతలు



జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

శాశ్వత రక్తదాతలుగా అజయ్ వారి మధుకర్ ఆపదలో ఎవరున్నా మేమున్నాం అంటున్న జగిత్యాల చింత సుధీర్.తన తోటి దోనార్స్‌తో ఎంతో మందికి రక్తదానం చేస్తున్నారు.జగిత్యాల సివిల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సంధ్యరాణి చిలుకవాడ జగిత్యాలకు చెందిన పేషెంట్‌కు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తదాత కావాలని ఎమ్‌సిఎచ్ స్టాఫ్ చెందు తెలపడంతో వెంటనే తన తోటి దోనార్స్ అయిన అజయ్‌వారి జగిత్యాల దావన్‌పెల్లి మధుకర్ నేరెళ్ల తన అమూల్యమైన ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి సంధ్యరాణి ప్రాణాలను కాపాడటానికి సహాయపడ్డదుకు చింత సుధీర్ తరపున జగిత్యాల సివిల్ బ్లడ్ బ్యాంక్ వారి తరపున సంధ్య రాణి కుటుంబ సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

## కొండగట్టులో ప్రారంభమైన పవిత్ర ఉత్సవాలు



మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో గురువారం పవిత్రోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్థానిక అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి ఉత్సవమూర్తులను ఆలయం నుండి యాగశాలకు తరలించి అనంతరం శ్రీ స్వామివార్లకు ప్రత్యేక వేదికపై ప్రదర్శించి ప్రత్యేక పూజలు, పంచామృతాలు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులతో పాటు అర్చకులు పాల్గొన్నారు.

## బాధితులకు పిఎంకే ఫౌండేషన్ ఉదారత



జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

పిఎంకే ఫౌండేషన్ మరోసారి తన ఉదారతను చాటుకుంది. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన దాసరి బిక్షపతికి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. దీంతో అతనికి డయాలసిస్ చేయాల్సిన అవసరం ఏర్పడింది. విషయం తెలుసుకున్న (పల్లె మొగిలయ్య కనకమ్మ జ్ఞాపకార్థం తల్లిదండ్రుల పేరు మీద) పిఎంకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ కిడ్నీ వ్యాధిగ్రస్తుడైన దాసరి బిక్షపతి కుటుంబానికి నెలకు రూ. 2500 చొప్పున సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా బిక్షపతి నివాసంలో కుటుంబానికి 2500 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె రవి గౌడ్, గండి రంజిత్ కుమార్ గౌడ్, కడవెరుగు సంపత్, డాక్టర్ గోపి, బండారి శ్రీనివాస్ యాదవ్, తాటిగంటి వీరస్వామి, కారుపాకల వెంకన్న, గొడుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్యవైశ్యులు

జమ్మికుంట, ప్రభాత వార్త:



తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ ప్రకటించడంతో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షుడు లెంకలపల్లి శరత్ కుమార్, వాసవి క్లబ్ సభ్యులు సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. వారు గురువారం హుజురాబాద్ లో సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని విధాలుగా ఎదగాలని పేద, మధ్య తరగతి ఆర్యవైశ్యులు సమాజంలో ఎదిగి గౌరవ ప్రదంగా నిలవాలనే ఆశయంతో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ ప్రకటించడం జరిగింద న్నారు. ఆర్యవైశ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటానని వారు గొప్ప క్రమశిక్షణ కలిగిన వారని సిఎం రేవంత్ రెడ్డి అన్నారని వారు తెలిపారు.

# ముఖ్యమంత్రి నిర్ణయం హర్షనీయం

**కోరుట్ల, ప్రభాతవార్త**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కార్పోరేషన్‌లను ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షుడు మోటూరి రాజు అన్నారు. ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్యుల పాటు పడుతున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి క్షీరాభిషేకం మోటూరి రాజు ఆధ్వర్యంలో చేశారు. ఆర్యవైశ్యులు ఎన్నో సంవత్సరాలుగా ఆర్య వైశ్య కార్పోరేషన్‌కై ఎదురు చూస్తున్నామని, చాలా సార్లు గత ప్రభుత్వాలకు ఎన్నో వినతిపత్రాలు సమరి ్పంచినా ఆర్యవైశ్య కార్పోరేషన్‌కు నోచు కలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు మంచాల జగన్, నాయకులు ముక్క రాము, గ్యాదె సాయి, గుడిసె కోటేష , కముటాల భాస్కర్, రవీందర్, ప్రభాకర్, రాజేష్, శ్రీకాంత్, విశ్వనాథ్‌లు పాల్గొన్నారు.

**రాయికల్‌లో...**

రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు హర్షనీయం

రాయికల్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు, రాష్ట్ర ఆవిర్భావ అనంతరం తెలంగాణ పునర్నిర్మాణానికి రెడ్డిలు తమ వంతు పాత్ర పోషించారని, వారి సేవలను బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ గుర్తించి రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అలాగే రాయికల్ పద్మశాలీ సంఘం, యాదవ సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకాలు చేపట్టారు. అనంతరం సీయం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కాలగిరి గంగారెడ్డి, కౌన్సిలర్ శ్రీధర్‌రెడ్డి, ముత్యంపు రాజురెడ్డి, సురేష్‌రెడ్డి, రమాపతిరెడ్డి, సత్యంరెడ్డి, తిరుపతి, రాము, దీపక్, రంజిత్, రాంరెడ్డి, లింగారెడ్డి, గంగారెడ్డి, మహిపాల్, సుదర్శన్, దివాకర్, నవీన్, సంజీవ్, జలపతి, పవన్, పద్మశాలీలు తాటిపాముల విశ్వనాథం, నర్సయ్య, సత్యనారాయణ, వెంకట స్వామి, గంగారాం, నరేందర్, గోపాల్, దిలీప్, గంగాధర్, రమేష్, నరేష్, నాగరాజు, ప్రసాద్,



మారుతి, యాదవ సంఘ నాయకులు జక్కుల స్వామి, రాజేష్, పెద్ద మల్లయ్య, మల్లికార్జున్, మల్లయ్య, మహేష , వెంకటేష్, మల్లేష్, మల్ల య్యలు పాల్గొన్నారు.

**కథలాపూర్‌లో...**

కథలాపూర్ : మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఆర్టీసీ 21శాతం ఫిట్‌మెంట్, ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణానికి, నూతన కార్పోరేషన్‌ల ఏర్పాటుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్‌కు ధన్యవాదాలు తెలుపుతూ వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు అజీం, నాయకులు పాల్గొన్నారు.




## ఎంపి ఎన్నికలపై నేడు బిఆర్ఎస్ సమావేశం

**పాలకుర్తి, ప్రభాత వార్త:**

రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో టీఆర్ఎస్ పార్టీ శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తుంది. స్థానికంగా ఉన్న ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉదయం 11 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా ఖరారైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ సమావేశానికి హాజరుకానున్నారు. దీంతో ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది. నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో పాటు మండలానికి చెందిన క్రియాశీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరుకానున్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ అధ్యక్షతన ఈ సమావేశం జరగనున్నది. ఈ సమావేవానికి టీఆర్ఎస్ నాయకులు, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుతో పాటు స్థానిక నాయకులు కౌశిక్, హరి, ఇతర క్రియాశీలక నాయకులు హాజరయ్యే అవకాశమున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో ఘోర ఓటమిని చవిచూసిన బిఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ సీటును కాపాడుకునేందుకు ఈ సమావేశంలో చర్చించనున్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీ లపై ఇచ్చిన వాగ్దానాలు ఇంకా అమలు నోచుకోకపోవడంపై ఊరూరునా చర్చ పెట్టాలని, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టాలని నాయకులు, కార్యకర్తలకు ఈ సమావేశంలో దిశానిర్దేశం చేయనున్నారు.

## పలు అభివృద్ధి పనులు ప్రారంభం

**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:**

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చొరవతో రాజ్యసభ ఎంపీ జోగిన్‌పల్లి సంతోష్ కుమార్ ఎంపీ నిధుల నుండి మండలంలోని వెంకటాపూర్, జోగిన్‌పల్లి, చిన్నమెట్‌పల్లి,గ్రామలల్లో పలు అభివృద్ధి పనులను ఎంపీపీ తోట నారాయణ,జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్‌లు గురువారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు, మాజీ సర్పంచులు,కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ బోనాలు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:**

మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో బద్ది పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలను ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా ఊరేగిస్తు బద్ది పోచ్చమ్మ అలయనికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుగ్గిళ్ళ ప్రియంక సురేష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ తుక్కారాం గౌడ్,నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నాణ్యతాప్రమాణాలు పాటించాలి



**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు ఐస్ క్రీం తయారీ కేంద్రాలు, ఐస్‌క్రీం విక్రయ కేంద్రాలను, వాటర్ ప్లాంట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఐస్‌క్రీమ్ తయారీదారులు నాణ్యత ప్రమాణాలను, పరిశుభ్రతను పాటించాలని, వాటర్ ప్లాంట్ యాజమానులు ఐఎస్ఐ లైసెన్స్ తీసుకోవాలని, లేని యెడల తెలంగాణ పురపాలకల చట్టం 2019ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలు పాటించని వారికి జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ అంజయ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంజన్న స్వాములకు అన్నదానం ప్రారంభం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని 22వ వార్డులోని శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో 41రోజుల పాటూ నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర ్భంగా ఆలయ అధ్యక్షుడు టేకుల నరేష్ మాట్లాడుతూ ఆంజనేయస్వామి మాల వేసుకున్న భక్తులకు 41రోజుల పాటూ అన్నదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని స్వాములంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మాదవేని నరేష్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, నాయకులు మాదవేని సునీల్, మాదవేని స్వప్న, గడ్డం సంధ్య, జిందం లక్ష్మీ నారాయణ, ఆడెపు కమలమధు, గంగాధర్, కమిటీ సభ్యులు శ్రీనివాస్, విజయ్, రవిగౌడ్, శంకర్‌గౌడ్, మహేష్, పవన్, శ్రీ పతి, శ్రీకాంత్, సాయికృష్ణ, నవీన్, రమేష్, వంశీ, శ్రీనివాస్, దీక్షాపరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవం



**మల్యాల, ప్రభాత వార్త:**

పోషణ మాసోత్సవం సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారులు, తల్లులకు పోషకాహారం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ముత్యంపేట అంగన్‌వాడీ టీచర్ శోభారాణి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారుల బరువు, ఎత్తులను కొలతలతో పాటు వారు ఆరోగ్యానికి తీసుకోవాల్సిన పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తాళ్ళ శోభన లతో పాటు దారం గంగ, శారద పాల్గొన్నారు.

## మహిళ సమైక్య సంఘ భవనానికి నిధుల మంజూరీ



**కథలాపూర్, ప్రభాతవార్త**

మండలంలోకి కలిగోట గ్రామంలోని మహిళా సమైక్య సంఘ భవనానికి ఎస్‌డీఎఫ్ నిధుల నుండి రూ. 4లక్షలు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరీ చేశారు. ఇట్టి నిధులతో గురువారం భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయితీ కార్యదర్శులు, మహిళా సంఘాల అధ్యక్షుడు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## పోషణ పక్షోత్సవాలు

**రాయికల్, ప్రభాతవార్త**

మండలంలోని ఇటిక్యాల్ గ్రామంలో పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ అభియాన్, పోషణ పక్షోత్సవాల కార్యక్రమం చ ఏపట్టారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, సున్నా నుండి 5సంవత్సరాల పిల్లలకు పాలు, పరిశుభ్రమైన అ లవాట్లు, పోషక విలువలు కలిగి ఆహార పదార్థాలపై అవగామన కల్పించారు అనంతరం పోషకాహార ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు స ఉజాత, అనురాధ, ఆశా కార్యకర్త సుమలత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# పిఎం విశ్వకర్మ ధరఖాస్తుల పరిశీలన

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో గురువారం కేంద్రం ప్రభుత్వం బలహీన వర్గాలకు అభివృద్ధి చెందుట కొరకు పిఎం,విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇందులో 18 సంవత్సరాలు కలిగి ఇప్పటి వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం బ్యాంకుల నుండి పొందనివారు అర్హులు.ఇట్టి పథకంలో వడ్రంగి, కమ్మరి, అవుసుల, మేదరి, చాకలి,సుతారి,మంగలి,చెప్పులు కుట్టేవారు అర్హులు.వీరికి 15 రోజులు వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి రోజుకు 500 చొప్పున 15000 రూపాయలు పనికిట్టు ఇవ్వడం జరుగుతుంది.వీరికి శిక్షణ అనంతరం 1 లక్ష రూపాయలు తదుపరి కిస్తులు వారీగా రెండు లక్షలు మొత్తం 3 లక్షలు ఇవ్వడం జరుగుతుంది.ఇట్టి దానిని ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకున్న ధరఖాస్తులను గురువారం చెప్యాల గ్రామంలో కొడిమ్యాల ఎంపివో ప్రవీణ్,చెప్యాల గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్,మోకమైన విచారణ జరిపి పరిశీలించారు.ఇట్టి ధరఖాస్తులను అర్హులైన లబ్దిదారులను ఎంపిడివో ద్వారా జిల్లా పరిశ్రమల కేంద్రానికి పంపడం జరుగుతుందని ఎంపివో ప్రవీణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఏ జిల్లా



అధ్యక్షులు అక్కపెల్లి రవీంధర్,ధరఖాస్తుదారులు అంజయ్య,రాజు,గంగాధర్,హారిక,సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మంచి ఆహారంతోనే ఆరోగ్యం : సిడిపివో వీరలక్ష్మి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమం 28 వార్డులోని చింతకుంటవాడలో పోషణ్ పఖ్వాడ కార్యక్రమం న్విహించారు.ఈ కార్యక్రమంలో ఎం.వీరలక్ష్మి సిడిపివో మాట్లాడుతూ పోషన్ భీం పడాయి భీ నినాదంతో ఈ సంవత్సరం మార్చి 9 నుండి 23 వరకు పోషణ్ పఖ్వాడ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో అందిస్తున్న బాల్య సంరక్షణ,పూర్వ ప్రాథమిక విద్య,పోషకాహారం



గురించి వివరించారు.ప్రతి రోజు మిల్లెట్స్ తీసుకోవడం వలన రక్తహీనత,ఐరన్,విటమిన్స్ లోపం ఏర్పడకుండా ఉంటామని,మిల్లెట్స్ లోని రకాలు వాటిని తీసుకొనటంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉండారని పాఠశాలలోని పిల్లలకు, కిశోర బాలికలకు,తల్లులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ శ్రీమతి,మేక పద్మావతి పాల్గొని గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రసాన చేశారు.అంగన్వాడీ కేంద్రంలో ఫ్రీ స్కూల్ విద్య,పోషకాహారం సక్రమంగా అందించాలని,అంగన్వాడీ సేవలను అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సూపర్వైజర్ జి.జానకి, పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్, అంగన్వాడీ టీచర్లు జ్యోతి,ఇంద్రజ, లక్ష్మి,అరుణ, శ్రీలత,సుధ,విద్య,పాఠశాలలోని పిల్లలు,తల్లులు పాల్గొన్నారు.

## యమధర్మరాజు ఆలయంలో రుద్రాభిషేకం

ధర్మపురి,ప్రభాతవార్త :



భరణి నక్షత్రం పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన యమధర్మరాజు దేవాలయంలో గురువారం అర్చకులు రుద్రాభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి మన్య సూక్తం ఆయుష్య సూక్తంతో అభిషేకం,ఆయుష్య హోమం,హారతి,మంత్రపుష్పం తదితర కార్యక్రమాన్ని నిర్వహించారు.స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో శ్రీనివాస్,దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల దినోత్సవ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు.కార్యక్రమంలో చివరిగా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని,విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు శ్రీనివాస్, ఉపాద్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మేర కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు



జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణలో మేర కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు జగిత్యాల పట్టణంలోని తహశీల్ చౌరస్తాలో మేరు సంఘం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేరు సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మేరు సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారని,వంద రోజుల్లోనే మేరు కార్పొరేషన్ సహకరించిన మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా మేరు సేవా సంఘం అధ్యక్షులు గట్ల రమేష్,పట్టణ అధ్యక్షులు మాడిశెట్టి మల్లేశం,పట్టణ ప్రధానకార్యదర్శి రాపర్తి గణేష్,సహాయ కార్యదర్శి రాపర్తి రమాదేవి,జిల్లా మాజీ అధ్యక్షులు,సలహాదారులు గట్ల హనుమండ్లు,జిల్లా కన్వీనర్ వెన్న మహేష్,సలహాదారులు కొక్కు శ్రీనివాస్,సలహాదారులు గట్ల రాధాకృష్ణ,డైరెక్టర్ రాగిల నరేష్,రాచర్ల గంగాధర్,కాంగ్రెస్ నాయకులు సంఘ శ్రీనివాస్,గట్ల రామ్‌ప్రసాద్,జీఆర్ శ్రీనివాస్,గట్ల చంద్రయ్య,గట్ల గౌరయ్య,రమేష్(బత్కెపల్లి),గట్ల భూమయ్య,ఓదెల ముఖేష్,గట్ల సత్తయ్య, గట్ల రాజ్‌కిషన్,సోమ తిరుపతి,రాపర్తి శ్రవణ్,సింగ్ మురళి,సింగ్ నర్సయ్య, ఓదెల నవీన్,ఒదెల అమర్,రాగిల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షునిగా చల్లగురుగుల మొగిలి

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిఆర్ఎస్ హనుమాన్ నగర్ పట్టణ అధ్యక్షునిగా చల్లగురుగుల మొగిలి నియమితులయ్యారు. ఈ మేరకు రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ కోసం మొగిలి చేస్తున్న కృషిని గుర్తించి ఈ పదవీ అప్పగించినట్లు తెలిపారు

# జగిత్యాల వార్త

జగిత్యాల, సారంగపూర్, భీర్‌పూర్, మల్యాల, కోడిమ్యాల,భీమారం

## ఘనంగా అంతర్జాతీయ గణిత దినోత్సవం

బుగ్గారం,ప్రభాతవార్త :



బుగ్గారం మండల పరిషత్ ఉన్నత పాఠశాలల్లో గురువారం అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు పై ఆకారంలో కూర్చోని అలరించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యుడు మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితం గణితంతో ముడిపడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు రవి ప్రసాద్, లచ్చయ్య,సత్యనారాయణ, అశోక్, రత్నం, జయప్రద, రిమ్లహాసన్, కృష్ణవేణి,పిఈటి వేణు,సిబ్బంది శ్రీనివాస్,భూలక్ష్మి పాల్గొన్నారు.

## కోడ్ కంటే ముందే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ కంటే ముందుగానే సర్కార్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించామని ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ తెలిపారు.పిఆర్‌సి పెండింగ్ డిఎల విడుదల,నగదు రహిత వైద్యం,ఇతర అంశాలపై నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నవనీతరావు,రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్,కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పి.కేశవ్‌రెడ్డి,వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి,ప్రభాతవార్త :

పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి మండలం గాదెపల్లి గ్రామ శివారులో 84 మంది నిరుపేదలకు హద్దులతో కూడిన భూమికి సంబంధించిన పత్రాలను గురువారం ఆయన ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 100 మంది నిరుపేదలకు భూములను పంపిణీ చేయగా, హద్దులు చూపించకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయని, ఎన్నికల సమయంలో సదరు లబ్దిదారులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం హద్దులతో కూడిన భూ పత్రాలను పంపిణీ చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగిందని,ఇచ్చిన హామీని నెరవేర్చుకోవడం సంతోషంగా ఉందని అన్నారు.100 మంది లబ్దిదారులలో 84 మందికి భూ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందని మిగితా 16 మందికి సంబంధించిన భూమి కోర్టు వివాదంతో ఉన్నదని, కోర్టు వివాదం పరిష్కారమయ్యాక వారికి సైతం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అంతకుముందు ధర్మపురిలోని ప్రభుత్వ బాలికల ఉన్న పాఠశాల ఆవం ణలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బోం వెల్‌ను ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో తాహశీల్దార్ కృష్ణ చైతన్య కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు,పాల్గొన్నారు.

# బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజ్జన్న

- 6 గ్యారంటీలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే విజ్జన్న

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామం నుండి కాల్వశ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూర్ గ్రామం వరకు నూతన బిటి రోడ్డు నిర్మాణానికి డిఎంఎఫ్‌టి కింద 3 కోట్ల రూపాయల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం చేయుట కొరకు గురువారం శంకుస్థాపనను పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... నాంసానిపల్లి నుండి శ్రీరాంపూర్ మండలం లక్ష్మీపూర్ వరకు డిఎంఎఫ్‌టి కింద మూడు కోట్ల రూపాయల నిధులతో బిటి రోడ్డు నిర్మాణం చేపట్టడానికి శంకుస్థాపన చేయడం జరిగిందని, లక్ష్మీపూర్ గ్రామంలో పోచమ్మ గుడి వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి సహకరిస్తానని నాంసానిపల్లి నుండి లంబాడితండా వెళ్ళే దారిలో చెరువు మత్తడి వద్ద బ్రిడ్జీ మంజూరుకు కృషి చేస్తానని వారన్నారు. అదే విధంగా సిఎం రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలు ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పడంతో అందులో నాలుగు గ్యారంటీలు అమలవుతున్నాయని పేదలకు సొంతింటి సహకారం కొరకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు సిఎం రేవంత్ రెడ్డి మార్చి 11న ప్రారంభించారని అదే విధంగా పార్లమెంట్ ఎన్నికల తర్వాత కొత్త రేషన్ కార్డు ఇవ్వడం జరుగుతుందని, కరెంటు బిల్లు రాని వారు ఎవరైనా ఉంటే మండల ప్రజా పరిషత్ కార్యాలయంకు పోయి కరెంటు బిల్లు అమలు అయ్యేటట్లు ఆఫీస్ లో నమోదు చేసుకోవాలని అన్నారు. అదే విధంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలను 100కు 100 శాతం అమలు అవడం ఖాయమని, వర్షాకాలంలో కెనాల్ నీళ్ళు అవసరం లేకున్నా నీళ్ళు ఎక్కువ ఇచ్చారని, అదే విధంగా రేపు సాయంత్రం వరకు డి86 కెనాల్ ద్వారా సాగునీరు అందుతుందని, రైతులు నీళ్ళను వృధా చేయకుండా పంటలను కాపాడుకోవాలని రైతులు అధైర్యపడవద్దని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ జడ్‌పిటిసి వంగల తిరుపతి రెడ్డి, ఎంపిపి కునారపు రేణుకాదేవి, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ



మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పొత్కపల్లి పిఏసిఎస్ చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఎంపి. మునీర్, కాంగ్రెస్ నాయకులు చీకట్ల మొండయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణ రెడ్డి, పడాల రాజు, చొప్పరి రాజయ్య, సామఢీల్లీ శంకర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరె రవి, జిల్లా ప్రచార కార్యదర్శి రెడ్డి రజనీకాంత్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు రౌతు మనోజ్, క్రాంతివీర్, సింగిల్ విండో డైరెక్టర్ చింతం కుమారస్వామి, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ నాగపూరి రవి కుమార్, ఈరవేణి శంకరయ్య, గుగులోతు నిమ్మ నాయక్, గుగులోతు లింగేష్, మిట్టపల్లి శంకర్, మీసుగు సంతోష్, బోయ మల్లేశం, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

# వాహనాల తనిఖీ నిర్వహించిన ఎస్ఐ అశోక్ రెడ్డి



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం పొత్కపల్లి ఎస్ఐ అశోక్ రెడ్డి గురువారం పోలీస్ స్టేషన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీలు నిర్వహించారు. పలు గ్రామ శివారులో ప్రధాన కూడళ్ళతో పాటు శివారులో వాహనాల తనిఖీలు నిర్వహించి ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలు లైసెన్స్ లేని వారిపై ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియామాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తున్నామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్స్‌లు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారు, పిల్లలకు వాహనాలు ఇచ్చేవారు, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ అశోక్ రెడ్డి తెలిపారు.

# ముదిరాజ్ కులస్తుల రాస్తారోకో



ముస్తాబాద్, ప్రభాతవార్త:

ముస్తాబాద్ మండల ముదిరాజ్ కులస్తులు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి గురువారం రాస్తారోకో నిర్వహించారు. 1980 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ముస్తాబాద్ మండలంలోని ముదిరాజ్ కులస్తులకు 984 సర్వే నెంబర్‌లో గల 13 ఎకరాల 39 గుంటల స్థలాన్ని కేటాయించిందని, అయితే ఆ స్థలాన్ని తమ కులానికి చెందిన కొందరు వారి పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఇప్పుడు ఆ స్థలం తమదేనంటూ 200 ముదిరాజ్ కుటుంబాలకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గంట పాటు రాస్తారోకో నిర్వహించడంతో భారీ సంఖ్యలో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. విషయం తెలుసుకున్న ముస్తాబాద్ పోలీసులు అక్కడికి చేరుకొని, వారిని సముదాయించే ప్రయత్నం చేశారు. అయితే న్యాయం కోసం పోరాడుతున్న కొందరు ముదిరాజ్ కులస్తులను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపిస్తూ, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ నిరసన దిగినట్లు తెలిపారు. పోలీసులు సముదాయింపుతో శాంతించి అక్కడి నుంచి తహశీల్దార్ కార్యాలయం వెళ్లి కార్యాలయం ముందు నిరసన చేపట్టి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని సమర్పించారు. దొంగతనంగా పట్టా చేసుకున్న వారి రిజిస్ట్రేషన్ రద్దు చేసి, 200 ముదిరాజ్ కుటుంబాలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో ముదిరాజ్ పాల్గొన్నారు.

# సిఎం చిత్ర పటానికిపాలాభిషేకం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు చిత్ర పటాలకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఇటీవల నిర్వహించిన క్యాబినేట్ సమావేశంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై ఆమోదం తెలపడంతో సుల్తానాబాద్ మండల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తాలో పాలాభిషేకం నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మినుపాల ప్రకాష్‌రావు, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, గాజుల రాజమల్లు, బిరుదు కృష్ణ, దామోదర రావు, చిలుక సతీష్, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# దుకాణ భవన సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన దుకాణ భవన 15 షేటర్స్ కలిగిన సమదాయంను 2.10కోట్లతో నిర్మించగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ, అధికారులు, సిబ్బంది, పెద్దపల్లి ఎంపిపి గజ్జి కృష్ణ, జడ్పిటిసి బండారు రాంమ్మూర్తి, పట్టణ కౌన్సిలర్ నూగిళ్ల మల్లయ్య,సయ్యద్ మస్రత్, భూతగడ్డ సంపత్, నందనవేని రాజేందర్, ఎయిర్టెల్ రవి, శ్రీమాన్, ముడుసు సాంబీ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నెత్తెట్ల కుమార్, ఈర్ల స్వరూప, బొడ్డుపల్లి శ్రీనివాస్, గంట రమేష్, కలవేన మహేందర్, ఆంజనేయ రావు,కదర్ల శ్రీనివాస్, గుండేటి ఐలయ్య, సురేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం




పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణ ప్రభుత్వ జడ్పి ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం పాఠశాల ఆవరణలో గురువారం జరిగింది. పాఠశాల నుంచి బదిలీ అయిన ఉపాధ్యాయులను ముందుగా సన్మానించారు. రాబోయే పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని ప్రధానోపాధ్యాయులు, స్థానిక ఎంఇఒ సురేంద్ర కుమార్ విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్య ప్రదర్శన అందర్ని ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

# మద్యం షాపును తనిఖీ చేసిన ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పొత్కపల్లి మద్యం షాపును గురువారం ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మద్యం షాపులలో ఎలాంటి కల్తీ మద్యం అమ్మిన, బెల్ట్ షాపులకు ఇచ్చిన చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలాల్లో అక్రమంగా నడిపిస్తున్న బెల్ట్ షాపులు అలాగే గుడుంబా, అక్రమ బెల్లం రవాణా, మద్యం నియమ నిబంధనలతో భాగంగా ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం షాపుల నిర్వాహకులు షాపులను ఉదయం 10 నుండి రాత్రి 10 గంటల వరకు షాపులు నడపాలని, ఆర్ 1, ఆర్ 2 రిజిస్టర్లు సరుకుకు సంబంధించినవి ఎప్పటికప్పుడు రాయాలని తెలిపారు. గుడుంబా స్థావరాలు, బెల్ట్ షాపులపై విస్తృత దాడులు చేయడం జరిగిందని అన్నారు. పూర్తిగా గ్రామాల్లో గుడుంబా నిర్మూలన చేయడం జరిగిందని, ఎక్కడైనా గుడుంబా తయారీ, అమ్మకం లేదా సరఫరా జరిగినచో తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

# దేశంలో అగ్రగామిగా సహకార సంఘాలు

**-రైతులకు సంపూర్ణ సేవలందిస్తున్న సంఘాలు**

**-మరిమడ్లలో ఎరువుల గోదాం ప్రారంభం**

**-నాఫ్స్‌క్యాబ్ టేస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**

దేశంలోనే తెలంగాణ సంహకార సంఘాలు రైతులకు సేవలందించడంతో పాటు అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచాయని జాతీయ సహకార సంఘాల అధ్యక్షుడు, తెలంగాణ ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ కొండూరి రవీందర్ రావు అన్నారు. గురువారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో కోనరావుపేట సింగిల్‌విండో ఆధ్వర్యంలో నాబార్డ్, సోసైటీ నిధుల రూ.25 లక్షలతో నిర్మించిన ఎరువుల గోదామును ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్, జడ్పీ చైర్‌పర్సన్ అరుణలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సర్వ సభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ సహకార సంఘాలు చిరస్థాయిగా నిలుస్తాయని, రైతుల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందిస్తాయని అన్నారు. సహకార సంఘాల అభివృద్ధికి బాటు వేయాలన్నారు. కేడీసీసీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, రైతులకు రుణాలను అందిస్తున్నారన్నారు. సింగిల్ విండోలో పని చేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించామన్నారు. నష్టాల ఊబిలో ఉన్న కోనరావుపేట సింగిల్ విండోను రూ.10 కోట్ల వరకు లావాదేవిల వరకు తీసుకరావడం అభినందనీ యమన్నారు. దానికి కృషి చేసిన చైర్మన్, డైరెక్టర్లు, సిబ్బందిని అభినందిస్తున్నామన్నారు. వీటి మాదిరిగానే అన్ని సంఘాలు లాభాల బాటలో పయనించేందుకు రైతుల సహకారం పూర్తిగా అందించాలన్నారు. అనంతరం జడ్పీ చైర్‌పర్సన్ అరుణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో గ్రామాలు అభివృద్ధి చెందాయని, రైతుల సంక్షేమం కోసం గత ప్రభుత్వం కృషి చేసిందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వాలు, నాయకులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కోనరావుపేట సింగిల్ విండో



చైర్మన్ బండనర్సయ్యయాదవ్, కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్‌లు భూంరెడ్డి, మహేష్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఎంపీటీసీ రేణుక, డీసీవో బుద్దనాయుడు, మాజీ సర్పంచ్ అశోక్, నాయకులు చేపూరి గంగాధర్, రుక్మిణి, నాగండ్ల భూమేష్, ఎల్లయ్యయాదవ్, రాస రవీందర్‌రెడ్డి, పుల్కం మల్లేశం, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-కోనరావుపేటలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన**

**-ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**కోనరావుపేట,ప్రభాతవార్త:**


పేద ప్రజల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం కోనరావుపేట మండలం బావుసాయిపేట, వెంకట్రావుపేట, కొండాపూర్, కొలనూర్, మరిమడ్ల, నిమ్మపల్లి, నాగారం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు



చేస్తామన్నారు. ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన వెంటనే పేదల సంక్షేమం కొరకు కొన్ని గ్యారంటీ పథకాలను అమలు చేశామన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ సామాజిక వర్గాల్లో ఉన్న 16 కులాల కార్పొరేషన్లను ఏర్పాటు చేసిన ఏకైకా ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. వెనుకబడిన కులాల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్లకు ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. మండలంలోని బ్రిడ్జిలు, లింక్ రోడ్డు పనులకు త్వరలో పూర్తి చేసేలా చూస్తామన్నారు. కొలనూర్ స్కూల్‌లో ఫేర్‌వెల్ డే వేడుకల్లో పాల్గొని, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. హై స్కూల్ తరగతి గదుల నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరు చేస్తామని హామి ఇచ్చారు. కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, జిల్లా నాయకులు చేపూరి గంగాధర్, కార్యదర్శులు తాళ్లపల్లి ప్రభాకర్, రుక్మిణి, మల్లేశం, తిరుపతి యాదవ్, రశీద్ తదితరులు పాల్గొన్నారు.

## బోర్డు తొలగించిన వారి పై చర్యలు తీసుకోండి

**-పోలీస్‌లకు ఫిర్యాదు చేసిన మున్నూరు కాపు సంఘం సభ్యులు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:**

మున్నూరు కాపు సంఘం స్థలం ఏర్పాటు చేసిన బోర్డును తొలగించిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవాలని మున్నూరు కాపు సంఘ మండలాధ్యక్షుడు కచ్చకాయల బాలరాజు డిమాండ్ చేశారు. గురవారం మున్నూరుకాపు సంఘంలో ఉన్న బోర్డును తొలగించిన వ్యక్తి దండు శ్రీనివాస్ పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడూ నిజామాబాద్ గ్రామ శివారులోని వైన్స్ పక్కన గల 2 గుంటల మున్నూరుకాపు సంఘానికి చెందిన స్థలంలో బోర్డును ఏర్పాటు చేశామన్నారు. అయితే ఆ భూమిలో ఏర్పాటు చేసిన బోర్డును శ్రీనివాస్ తొలగించడం పై నిలదీయడంతో నిర్లక్ష్యం సమాదానం చెప్పడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నాడని అన్నారు. తన పై చట్ట పరమైనా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట మండలంలోని అన్ని గ్రామాల మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు,సభ్యులు ఉన్నారు.

## కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ధర్మపురి రోడ్‌లోని బిఎల్ఎన్ గార్డెన్‌లో పురగిరి క్షత్రియ పెటిక సంఘం నూతన జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కుల సంఘాలు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సంఘాలకు నూతన భవనాలతో పాటు వారి సంక్షేమానికి అభివృద్ధికి తమ వంతు కృషి ఉంటుందని అందులో భాగంగానే రాష్ట్రంలో నూతనంగా 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని దీంతో ప్రతి కులంలో అభివృద్ధితో పాటు వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



**సిరిసిల్లాటౌన్, తంగెళ్లపల్లి, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట, వీరన్నపల్లి, గంభీరావుపేట**

## విశ్వబ్రహ్మాణ విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం బిసి,ఎస్టి, ఎస్సి 16 కులాలకు కార్పొరేషన్ ప్రకటించి, విశ్వకర్మ కార్పొరేషన్ ప్రకటించక పోవడం భాదకరం అని సిరిసిల్ల జిల్లా కమిటి అధ్యక్షుడు చందనగిరి గోపాల్ అన్నారు. గురువారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో విశ్వకర్మ ఐక్య సంఘం అధ్వర్యంలో సమావేశంలో చందనగిరి గోపాల్ మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటులో విశ్వబ్రహ్మాణ కార్పొరేషన్ ప్రకటిచంకపోవడం భాదకరం అని అన్నారు. త్యాగలతో కూడిన సామాజిక వర్గం విశ్వబ్రహ్మాణులని అన్నారు. తెలంగాణ సమయంలో శ్రీకాంత్ చారి బలిదానం చేసుకోవడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రహ్మాణ కార్పొరేషన్ ప్రకటించాలని కొరారు. ఈ కార్యక్రమంలో సత్యం, తుమ్మలపల్లి రమేష్, సంకోటి రమేష్, అంజనేయిలు, రవీందర్, రామచంద్రం, సత్తయ్య, లక్ష్మణ్, రాజు, లక్ష్మణ్, జగదీశ్వర్, శ్రీనివాసన తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి నిధుల మంజూరు



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ఎంపి లాడ్స్ నిధుల నుండి 3 లక్షల రూపాయలను వట్టెంలా గ్రామంలో మహిళ సంఘం భవనం నిర్మాణానికి మంజూరు చేయడం జరిగింది. చెక్కపల్లి గ్రామ కబడ్డీ క్రీడాకారులకు సింథటెక్ కొట్ మ్యాచ్ కొరకు 3 లక్షల రూపాయలు, చెక్కపల్లి గ్రామంలో రెడ్డి కమ్యూనిటి హాల్ కొరకు 3 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. కాగా ఈ ప్రోసీడింగ్స్ కాపీలను బిజెపి మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, మహిళ సంఘాల సభ్యులకు, క్రీడాకారులకు, రెడ్డి సంఘం ప్రతినిధులకు అందించారు. కాగా వారందరూ కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, గ్రామస్థులు, యువకులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధురాలు మృతి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ 6వ వార్డులో గల హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన స్వాతంత్ర సమరయోధురాలు వెనిశెట్టి వెంకటలక్ష్మి (95) గురువారం ఉదయం మృతి చెందారు. 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# మార్కెట్ చైర్మెన్ గిరి.. దళిత నేతన్నల గురి

**- మొదటిసారి ఎస్.సి. రిజర్వుడు - పెరుగుతున్న ఆశావాహులు**

**- సమర్ధతకు పట్టం కట్టె ఆలోచనలో ఎమ్మెల్యే మేడిపల్లి**

**చొప్పదండి ప్రభాతవార్త:** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో చొప్పదండిలోని జువ్వాడి చొక్కారావు వ్యవసాయ మార్కెట్‌కు ఒక ప్రత్యేకత గుర్తింపు ఉంది. మార్కెట్ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు మార్కెట్ కమిటి చైర్మెన్‌గా ఎస్.సి.లకు దక్కలేదు. ఈ సారి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పదవిబాద్యతలను చెపట్టిన తరుణంలో గత ప్రభుత్వం నియమించిన నామినేటేడ్ పదవులను రద్దు చేస్తూ రిజర్వేషన్‌లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి ఎస్.సి. రిజర్వుడు కావడంతో మార్కెట్ కమిటి చైర్మెన్ పదవిని దక్కించుకునేందుకు కాంగ్రెస్‌పార్టీలోని ఆశవాహుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. వ్యవసాయ మార్కెట్ కమిటి జనరల్ కెటగిరి, బిసి కెటగిరి, మహిళా కెటగిరి గతములో రిజర్వుడు కాగా ఎస్.సి. రిజర్వుడు అయింది. గతంలో చొప్పదండి మార్కెట్ కమిటి చైర్మెన్‌లుగా గుర్రం ఎసురెడ్డి, గుండ రాంరెడ్డి, కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, చైర్మెన్‌లుగా బాద్యతలను నిర్వహించగా వారి అనంతరం పర్సన్ ఇంచార్జీలుగా ఈ .మల్లేశం, ఎ. ఆశోక్, పి. రవికుమార్‌లు విధులను నిర్వర్తించారు. అటు తర్వాత పురం రాజేశం ఆయన అనంతరం పర్సన్ ఇంచార్జీగా ఎ. అశోక్ అటు తర్వాత మినుపాల తిరుపతి రావు చైర్మెన్‌గా, మల్లి పర్సన్ ఇంచార్జీ ఎ. అశోక్, చైర్మెన్‌గా మినుపాల తిరుపతి రావు, పర్సన్ ఇంచార్జీగా ఎ. అశోక్, శ్రీనివాస్ విధులు నిర్వర్తించగా గడ్డం సుమలత చైర్‌పర్సన్‌గా పర్సన్ ఇంచార్జీగా అజ్మీర రాజు, మార్కెట్ కమిటి చైర్మెన్‌గా ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, పర్సన్ ఇంచార్జీగా వి. పద్మవతి, మార్కెట్ కమిటి చైర్మెన్‌గా గడ్డం చుక్కారెడ్డి విధులను నిర్వర్తించారు. కాంగ్రెస్‌ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత కమిటిని రద్దు చేయడంతో ప్రస్తుతం



డిడిఎం ఆజ్మీర రాజు, పర్సన్‌ఇ ంచార్జీగా కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటి పదవులు ఆశిస్తున్నవారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన కార్యదర్శి కొత్తూరి మహేష్, మాజీ ఎంపిటిసి వడ్లూరి లచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కడారి శంకర్, కునమల్ల రాజశేఖర్, కట్టెకొల లక్ష్మణ్, చిలుక సంజీవ్, మీడియా ఇంచార్జీ సంబోజి సునిల్, కొలపురి శ్రీకాంత్, సోమిడి శ్రీనివాస్, లింగంపల్లి దేవాదాస్‌లు చొప్పదండి వ్యవసాయ మార్కెట్‌కమిటిని ఆశీస్తున్నారు. ఇదిలా ఉండగా రోజు రోజు ఆశవాహుల సంఖ్య పెరుగుతుంది. చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మార్కెట్ కమిటి నియామకం లో నామినేటేడ్ చేసేందుకు ఆచితూచి అడుగులు వేసే అవకాశంమెండుగా కన్పిస్తుంది. గతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేసిన సమర్ధత కలిగిన నాయకులకే పట్టం కట్టాలని ఆలోచనలో ఉన్నట్లుగా విశ్వాసనీయ సమాచారం.ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ త్వరలో రానున్న నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత చొప్పదండి మార్కెట్ కమిటి తో పాటు నియోజకవర్గంలోని పలు మార్కెట్ కమిటిలనుప్రకటించే అవకాశం ఉంది.

## ఎమ్మెల్యే దంపతులను ఆశీర్వదించిన వేద పండితులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వివాహ వార్షికోత్స వం సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, నియోజక వర్గ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలతోపాటు రామగుండం నియోజక వర్గం అభివృద్ధి పథంలో పయనించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ మనాలీ రాజ్‌ఠాకూర్ దంపతులచే పూజలు నిర్వహించి, అనంతరం వివాహ వార్షికోత్స వం సందర్భంగా వేద బ్రహ్మణులు ఆశీర్వచనాలు అందజేశారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**

**- జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరికలు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని పురాణిపేట 40వ వార్డులో బిఆర్‌ఎస్ నాయకులు నగేష్ ఆధ్వర్యంలో 30 మంది ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే జగిత్యాల పట్టణంలో 25వ వార్డులో నుంచి బిఆర్‌ఎస్ నాయకులు వార్డు ప్రెసిడెంట్ పదకంటి గంగాధర్,సక్రెటరీ ఆరుముళ్ల గంగారెడ్డి,సీనియర్ నాయకులు ఆరుముళ్ల గంగాధర్,చిర్ర మల్లేష్‌యాదవ్,ఇతరులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్‌ఎస్ పాలనలో బడుగు బలహీన వర్గాలు రైతులు మైనార్టీలు అన్ని విధాలుగా నష్టపోయారని నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అన్ని కులాలు వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందడంతో పాటు రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామన్నారు.

## భూగర్భ గనులలో పైకప్పు ప్రమాదాలను ముందస్తుగా గుర్తించే ఆధునిక సాంకేతికత

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భూగర్భ గనులను నూతరు శాతం ప్రమాదరహిత గనులుగా రూపొందించడం కోసం సింగరేణి యాజమాన్యం అంతర్జాతీయ స్థాయిలో అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతికతను పరిశీలిస్తోందని, మేలైన సాంకేతికతను వినియోగించడానికి సింగరేణి సిద్ధంగా ఉందని సిఅండ్‌ఎండి ఎన్.బలరాం పేర్కొన్నారు. భూగర్భ గనులలో పైకప్పు కూలి జరిగే ప్రమాదాలను నివారించేందుకు ఆస్ట్రేలియా దేశానికి చెందిన నోమ్ అనే సంస్థ కొత్తగా రూపొందించిన అధునిక పరికరాల పని తీరును గురువారం హైదరాబాద్ సింగరేణి భవన్‌లో పరిశీలించిన తరువాతపై ఆయన ఉన్నత స్థాయి అధికారులతో చర్చించారు. దీన్ని వల్ల ప్రమాదాన్ని నివారించడం కోసం అన్ని రకాల చర్యలు తీసుకొని, ప్రాణ నష్టం జరగకుండా చూసే అవకాశం ఏర్పడుతుందని అన్నారు. దీనిపై డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ జి.వెంకటేశ్వర్ రెడ్డి వివరిస్తూ ప్రమాదాల నివారణకు ఇప్పటికే సింగరేణి అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తుందని, భూగర్భంలో పైకప్పు కిందికి జారడంపైన ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తే ఈ కొత్త సాంకేతికత వల్ల ప్రమాదాలను నూరు శాతం అరికట్టే అవకాశం ఉందని అన్నారు. దీనిపై ఉన్నత స్థాయిలో చర్చించిన తరువాత త్వరలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



## ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనది

**- అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ రాంబాబు**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్నికల విధుల్లో సెక్టోరల్ అధికారుల బాధ్యత విస్తృతమైనదని అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ రాంబాబు పేర్కొన్నారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని స్థానిక జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా కేంద్రంలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన సెక్టోరల్ అధికారులకు శిక్షణను అందించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ రాంబాబు మాట్లాడుతూ అన్ని అంశాలలో క్షుణ్ణంగా అవగాహన కలిగి ఉండాలని సెక్టోరల్ అధికారులు ఈవిఎంలు వివిధ పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ దివాకర్ మాట్లాడుతూ వల్నారేబిలిటీ మ్యాపింగ్,సెక్టార్ మ్యాపింగ్ కనీస వసతులను గురించి పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందించాలని పేర్కొన్నారు.జగిత్యాల అసెంబ్లీ కాన్స్టెన్సీ రిటర్నింగ్ అధికారి పులి మధుసూధన్ గౌడ్ మాట్లాడుతూ బూత్ లెవెల్ ఆఫీసర్లతో పాటుగా అందరి అధికారులతో కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా పోలింగ్ స్టేషన్‌కు అవసరమైన వసతులు,రాబోయే ఎండా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన వనరులను గురించిన పూర్తి నివేదికను అందించాలని పేర్కొన్నారు.కోరుట్ల రిటర్నింగ్ ఆఫీసర్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి చిన్న అంశం కూడా వదిలిపెట్టకుండా ఎన్నికల ప్రవర్తన నియామావళిని అనుసరించి అదికారులు నడుచుకోవాలని పేర్కొన్నారు.తదనంతరం రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పడాల తిరుపతి మాట్లాడుతూ సెక్టోరల్ ఆఫీసర్స్ రిటర్నింగ్ అధికారులకు క్షేత్రస్థాయిలో జరిగే ఎన్నికల ప్రక్రియను అందరికి కూడా ఒక రిప్లిక లాంటి వారు కాబట్టి నియామకం కాబడినప్పటి నుండి ఎన్నికల ప్రక్రియ ముగిసి కౌంటింగ్ ప్రక్రియ ముగిసేంత వరకు ఉంటుంది అని,జోనల్ మెజిస్ట్రేరియల్ పవర్ కలిగిన అధికారిగా అన్ని రకాల అంశాలలో పూర్ణమైన విజ్ఞానాన్ని కలిగి ఉండాలని పోలింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ గతంలో 2023 అసెంబ్లీ ఎన్నికలు ఏ విధంగా నిర్వహించారో అదే విధంగా పార్లమెంట్ ఎన్నికలలో కూడా పూర్ణమైన పరిజ్ఞానంతో విధులు నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇలాంటి మిస్టేక్ లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేటట్లు చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని,రిటర్నింగ్ అధికారులకు అందించే వివిధ రకాల డాక్యుమెంట్స్ సరైన సమయంలో అందించాలని శిక్షణను అందించారు.ఈ కార్యక్రమానికి నోడల్ అధికారిగా శ్రీనివాస్ మెట్‌పల్లి ఆర్డీవో వ్యవహరించారు.



## వస్త్ర పరిశ్రమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**- స్థానిక ఎమ్మెల్యే సమస్యల పరిష్కరానికి కృషి చేయాలి**

**- సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు ఎండి అబ్బాస్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకోన్న సంక్షోభాన్ని ప్రభుత్వం వెంటనే పరిష్కర చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యాదర్శి సభ్యులు అబ్బాస్ డిమాండ్ చేశారు. గురువార ం సిరిసిల్ల కొత్త బస్టాండ్‌లో 24 గంటల నిరహార దీక్ష కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా అబ్బాస్, రమేష్ హాజరయ్యరు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ గత 3నెలల నుండి పరిశ్రమ సంక్షభం వలన సరైన ఉపాధి లేక నేతన్నలు పస్తులు ఉంటున్నారని అన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమని సిరిసిల్ల నేతన్నల సమస్యలను పరిష్కరించాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వపై ఉందని అన్నారు. సిరిసిలలో అకలి చావులు ఆత్మహత్యలు మల్లి పునారవృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.వస్త్ర పరిశ్రమ సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే కేటిఆర్ స్పదించి సమస్యల పరిష్కర చర్యలు తీసుకోవాలని అన్నారు. నేతన్నలకు ఉపాధి అవకాశాలు చేపట్టకపోతే ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ప్రభుత్వ




అర్డుర్లు అందించి కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. పార్లమేంట్ సభ్యులు బండి సంజయ్ నేతన్నల సమస్యలు పట్టించుకోవాలన్నారు. ఈ దీక్షకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు చక్రపాణి, వస్త్ర పరిశ్రమ అనుబంద డయింగ్ యూనియన్ అధ్యక్షుడు మల్లేశం, ఎగమంటి ఎల్లారెడ్డి, అన్నలాదస్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన శాతవాహన వికల్ప 2024 కామర్స్ మీట్







**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** శాతవాహన విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన శాతవాహన వికల్ప 2024 కామర్స్ మీట్ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య సంకశాల మల్లేష్ మాట్లాడుతూ.. 1800 మంది డిగ్రీ, పీజీ విద్యార్థులు ఒకచోట ఒకేసారి వివిధ పోటీలలో పాల్గొనడం, ఆదికూడా విశ్వవిద్యాలయంలో నిర్వహించడం నిజంగా చాలా ఆనందంగా ఉందని, అలాగే విద్యార్థులు ఈ కార్యక్రమంలో వివిధ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని, పోటితత్వ భావనలను పెంచుకోవటం వలన ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండవచ్చని, అందుకు వికల్ప లాంటి కార్యక్రమం చాలా ఉపయోగంగా ఉంటుందని, అలాగే ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ డిపార్ట్మెంట్కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డాక్టర్ బి.ఎన్.రావు, తెలంగాణ కామర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆచార్య చెన్నప్ప, జనరల్ సెక్రటరీ ఆచార్య జె.రవికుమార్, శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వరప్రసాద్, డాక్టర్ ఇ.మనోహర్, వికల్ప 24 కన్వీనర్ డాక్టర్ డి.హరికంత్, డిపార్ట్మెంట్ అధ్యాపకులు డాక్టర్ తిరుపతి, బి.నరేష్, డాక్టర్ పరశురాములు, డాక్టర్ మనోజకుమార్, డాక్టర్ కృష్ణకుమార్, బి.అనిల్, సందీప్, వేణుమాధవ్, ఇతర ప్రైవేట్, గవర్నమెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.




## సి.వి.రామన్ గణిత ఒలింపియాడ్ రాష్ట్రస్థాయిలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఇటీవల సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించి సర్ సి.వి.రామన్ యంగ్ జీనియస్ గణిత ఒలింపియాడ్‌లో కరీంనగర్ పట్టణం పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అవార్డులను కైవసం చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా, పారమిత హెరిటేజ్ పాఠశాల 8వ తరగతికి చెందిన మాస్టర్ జి.ప్రేమ్ సాయి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంక్(జిల్లాలో 1వ ర్యాంక్), మాస్టర్ ఎండి.రేయాన్ అహ్మద్(6వ తరగతి) రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్( జిల్లాలో 2వ ర్యాంక్) సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, ప్రోగ్రాం హెడ్ గోపికృష్ణ, సమన్వయకర్త రాము, గౌడ్ టీచర్ లక్ష్మాద్రి, గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై డిఈవో ఆగ్రహం

**ఓదెల, ప్రభాత వార్త:** ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా జిల్లా విద్యాధికారి మాధవి సమయ పాలన పాటించని ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఒకరోజు జీతం కోత విధించిన సంఘటన ఓదెల మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఓదెల మండలంలోని పలు పాఠశాలలో సిపిఎస్ పోత్కపల్లి, జడ్పిహెచ్ఎస్ పోత్కపల్లి, జడ్పిహెచ్ఎస్ ఓదెల, ఎంపిపిఎస్ ఎస్‌సి కాలనీ ఓదెల, ఎంపిపిఎస్ ఓదెల తారకరామ కాలనీ, ఎమ్‌పియుపిఎస్ గోపరపల్లి, ఎంపిపిఎస్ కొలనూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో కొందరు ఉపాధ్యాయులు సమయానికి పాఠశాలకు రాకపోవడంతో డిఈవో మాధవి ఆగ్రహం వ్యక్తం చేశార. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదివే విధానాన్ని, మధ్యాహ్నం భోజనం తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సమయ పాలన పాటించని ఉపాధ్యాయులకు అటెండెన్స్



రిజిస్టర్ లో ఆబ్సెంట్ మార్క్ వేశారు. ఒకరోజు జీతం నిలిపివేయాలని ఎంఈవో ఆరెపల్లి రాజయ్యకు ఆదేశాలు జారీ చేశారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల నిర్వహణ బాధ్యతలు






**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించిందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. గురువారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి, సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఈ వీడియోసమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించి మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సిఎస్‌కలెక్టర్లను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ కాన్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో చేపట్టాల్సిన కనీస సదుపాయాల పనులకు వెంటనే పరిపాలన అనుమతులు జారీ చేస్తామని, అమ్మ పాఠశాల కమిటీలు, ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేస్తూ పనులు క్షేత్ర స్థాయిలో వెంటనే ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి డి.మాధవి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, సిపిఓ గంపా రవీందర్, మైనింగ్ అధికారి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి నాగలేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ మేరాజ్ మహ్మూద్, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## అపోలోలో అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవం



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా కేంద్రంలో గల అపోలో రీచ్ హాస్పిటల్, గురువారం అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి యేటా మార్చి 14న ప్రపంచ మూత్రపిండాల దినంగా గుర్తించడం జరిగింది, అందులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా జరిగే వేడుకలతో పాటు అపోలో రీచ్ హాస్పిటల్‌లో కూడా కిడ్నీ వ్యాధులు కూడా రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ మూత్రపిండాల దినోత్సవం సందర్భంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటు ధరలో రూ.999లతో వివిధ రకాల సమర్ధవంతమైన రక్త, స్కానింగ్, మూత్ర పరీక్షలు అందిస్తూ వారి వారి కిడ్నీ యొక్క ఆరోగ్యాన్ని తెలుసుకొనుటకు అందుబాటు ధరలలోకి తీసుకురావడం జరిగిందని ప్రకటించారు. ఈ హెల్త్ ప్యాకేజీ మార్చి 14, 2024 నుండి జూలై 31వ తేదీ వరకు అందుబాటులో ఉంటుందని తెలియజేశారు.

## ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

మొదటి పేజి తురువాయి..

గురువారం సమీకృత కార్యాలయంలో ఎన్నికల వివరాలు నమోదు కోడ్ ఉల్లంగనలపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితిగా నిష్పక్షపాతంగా నిర్వహించాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల పరిశీలక బృందాలు తమ విదులను పకడ్బందిగా నిర్వహించాలని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబందించిన షెడ్యూల్ విదుదలైన తరువాత ప్రజా ప్రాతినిధ్యం చట్టంలోని సెక్షన్ 28 ప్రకారం మనమంత ఎన్నికల కమిషన్ పరిధిలో విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను నగదు, మద్యం, పంపిణి గుర్తించడం రిపోర్ట్ చేయడం అధారాలు సేకరించడం చాలా కీలకమని అన్నారు. సివిజల్ యాప్ 1950 టోల్ ఫ్రీ నెంబర్ ఇతర మార్గాల ద్వారా వచ్చే సమాచారన్ని బట్టి ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లయింగ్ స్కాడ్ స్టాటిక్ సర్వలైన్ బృందాలు నగదు ఇతర అభరణాలు సీజ్ చేసినపుడు తప్పనిసరిగా వీడియో పుటేజ్ తీసుకోవాలని ఏమాత్రం నిర్లక్షం ప్రదర్శించ వద్దని సూచించారు. అక్రమ నగదు మద్యం పంపిణి అరికట్టడమే లక్ష్యమని సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని అన్నారు. సీజ్ చేసిన సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా రశీదు అందించాలని అన్నారు. వీడియో సర్వేలెన్సు బృందాలు వీడియో వ్యూయింగ్ బృందాలు అకౌంట్ బృందాలు ఎన్నికల నేపథ్యంలో జరిగే రాజకీయ సభలు ర్యాలీలను కుణంగా పరిశీలించాలని వినియోగించిన వాహనాలు కుర్చీలు స్టేజి సౌండ్ ఏర్పాటు, భోజనం తదితర అంశాలను పరిశీలించి వివరాలు నమోదు రికార్డు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు గౌతమి, ఖీమ్యానాయక్, సిరిసిల్ల అర్డివో రమేష్, వేములవాడ అర్డివో రాజేశ్వరి, మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్‌లో కారుదిగిన పెద్దన్న

**బిఆర్ఎస్‌కు బిగ్‌షాక్**



జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఒడలు బండ్లు అవుతున్నాయి.. బండ్లు ఒడలు అవుతున్నాయి.. రాజకీయాలలో ఏ దారి ఎటు ఎళ్తుందో.. ఎవరికి తెలియదు.. చివరికి ఆ నేతలకు కూడా తెలియని పరిస్థితులు నేటి సమకాలిన రాజకీయాలలో చోటు చేసుకుంటున్నాయంటే అతిశయోక్తి కాదు.. అక్షరాల ఇక్కడ అదే జరిగింది.. ఒకనాడు తెలుగుదేశం పార్టీ హాయాంలో కార్మిక సంఘ నేతగా, కోల్‌బెల్ట్ సింగరేణి ఏరియాలో ఓ వెలుగు వెలిగిన ఆ నేత కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలో అప్పుడు తెలుగుదేశం పార్టీ హాయాంలో రెండు సార్లు శాసనసభ్యునిగా, రెండుసార్లు క్యాబినేట్ మంత్రిగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాడు. ఈ రోజు ఆ నేత నేటి తరం నేతలకు కూరలో కరివేపాకులా మారిపోయాడు.. తన మనోభావాలకే ఎదురుదెబ్బ తగలడంతో, బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్న హుజురాబాద్ పెద్దన్న ఇనుగాల పెద్దిరెడ్డి మాజీ మంత్రి గురువారం కారుదిగి వెళ్లిపోయాడు.. దీనితో బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ ఎన్నికల ముందు మరో బిగ్‌షాక్ తగిలింది.

1982లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ఆ నేత 1985లో అప్పటి సాధారణ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా హుజురాబాద్ శాసనసభ్యునిగా ఇనుగాల పెద్దిరెడ్డి గెలుపొందిన నేత రాజకీయాలలో ఓ వెలుగు వెలిగాడు. టిఎన్‌టియుసి (తెలుగు నాడు ట్రేడ్ యూనియన్) స్టేట్ ప్రెసిడెంట్‌గా ఎన్‌టి రామారావు మన్నలను పొందిన కార్మిక నేత రాజకీయాలలో రానురాను సన్నగిల్లారు. అయినప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబునాయుడు తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు

మెంబర్‌గా ఇనుగాల పెద్దిరెడ్డిని నియామకం చేసారు. కొంత కాలం తర్వాత బిజెపి, ఆ తర్వాత భారత రాష్ట్ర సమితి

(బిఆర్ఎస్) పార్టీలో 2021 ఉప ఎన్నికలకు ముందు తీర్థం పుచ్చుకున్నారు. హుజురాబాద్ అభ్యర్థిగా బిఆర్ఎస్ నుండి నిలుపుదామనుకున్న బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఆ తర్వాత నిర్ణయం మార్చుకుని, బిసిలకు ఇస్తున్నానని భి ఫాంను పెద్దిరెడ్డి చేత ఆనాడు గెల్లు శ్రీనివాస్ చేతులో పెట్టించాడు. అప్పటి ఉప ఎన్నికలలోను, మొన్న జరిగిన సాధారణ ఎన్నికలలోను కరీంనగర్, హుజురాబాద్ సాధారణ ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపుకు ఇనుగాల పెద్దిరెడ్డి శక్తివంచన లేకుండా సేవలందించాడు. ఆ సేవలను గులాబి దళాపతి కేసిఆర్ మర్చిపోవడంతో ఇటీవల హైద్రాబాద్‌లో పార్లమెంట్ ఎన్నికలలో సమన్వయ సమావేశానికి గానీ, కరీంనగర్‌లో జరిగిన సమన్వయ సమావేశానికి గానీ, నాలుగు రోజుల క్రితం కరీంనగర్‌లో కేసిఆర్ సమక్షంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల (కదనబేరి) బహిరంగ సభకు ఇనుగాల పెద్దిరెడ్డిని ప్రత్యేక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఆహ్వానించకపోవడం, ఎక్కడ కూడా ఆయన ఊసులేకపోవడంతో మనోవేదనకు గురైన ఇనుగాల పెద్దిరెడ్డి రాజీనామా లేఖను గురువారం గులాబి బాస్‌కు పంపించాడు. కారు దిగి వెళ్లిపోయాడు. ఈ అంశంపై ఇనుగాల పెద్దిరెడ్డిని ప్రభాతవార్త ప్రశ్నించగా రాజకీయాలలో ఎల్లకాలం పదవులు శాశ్వతం కాదని, ఏ పార్టీలో పనిచేసిన చిత్తశుద్ధితో అంకితభావంతో పనిచేసినప్పుడు అక్కడ మనకు సరైన గుర్తింపు ఉన్నప్పుడు ఆ పార్టీ కోసం, ఆ పార్టీ ఎదుగుదల కోసం మన శ్రమను దారపోయాలి. మనకు గుర్తింపు లేని చోట కొనసాగడం ఇష్టం లేక హుజురాబాద్ నియోజకవర్గంలోని తన అనుమాయిలతో, కార్యకర్తలతో సమలోచనలు చేసి రాజీనామా చేసినట్లు పెద్దిరెడ్డి ప్రభాతవార్తకు తెలిపారు.

భవిష్యత్తు రాజకీయాలపై ప్రశ్నించగా.. కార్యకర్తల మనోభావాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటానని పెద్దిరెడ్డి సమాధానం ఇచ్చారు. రాజీనామా చేసి, కారుదిగి అడుగులు వేస్తు ముందుకు సాగుతున్న పెద్దిరెడ్డి దారి గాంధీభవన్‌వైపుగా సాగుతున్నట్లు తెలుస్తుంది. పార ్లమెంట్ ఎన్నికలలో హస్తం గూటికి చేరుకుని కరీంనగర్‌లో బిఆర్ఎస్, బిజెపిలకు గట్టి పోటీ ఇవ్వడానికి పెద్దిరెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పక్క ప్రణాళికలు రూపొందించుకున్నట్లు తెలుస్తుంది. ఏదిఎమైనప్పటికి 40 సంవత్సరాల అనుభవం ఉన్న రాజకీయ అగ్రనేతను బిఆర్ఎస్ పార్టీ వదులకోవడం హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు నష్టమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# హుజూరాబాద్ వార్త



## సిఎం చిత్రపటానికి ఆర్యవైశ్యుల పాలాభిషేకం



వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని బుధవారం వీణవంక మండల కేంద్రంలోని బస్‌స్టాండ్ ప్రాంతంలో ఆయన చిత్రపటానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల శివాలయ కమిటి చైర్మన్ రామిడి శ్రీధర్, వైశ్యులు బాపన్న, రాజశేఖర్, రమేష్, శ్రీనివాస్, పున్నంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు చైతన్యవంతులు కావాలి..



వీణవంక, ప్రభాత వార్త:

నేటి సమాజంలో మహళలు చైతన్యవంతులు కావాలని బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని వీణవంక మండలంలోని పోతిరెడ్డిపల్లి(కల్లుపల్లి) గ్రామంలో గురువారం బాల వికాస స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైనా జమ్మికుంట బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ తల్లిగర్భంలో ఉన్న పిల్లల నుండి కాటికి పోయే శవం వరకు అందరూ వినియోగదారులేనని, వినియోగదారుల పరిరక్షణ చట్టం 1986లో వచ్చినప్పటికి ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయలేకపోవడం వల్ల పాశుపథాస్త్రం లాంటి ఈ చట్టం కూడా మిగతా చట్టాల లాగే నీరు కారిపోతుందని అన్నారు. బిల్లులు తీసుకున్నప్పుడే ఏదైనా మోసం జరిగితే వినియోగదారుల ఫోరంలో కేసు వేయవచ్చునని, కేసు వేస్తే నష్టపోయిన వినియోగదారులకు కోర్టు ఖర్చులతో సహా నష్టపరిహారం చెల్లిస్తారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలవికాస కో ఆర్డినేటర్ సుమలత, బాలవికాస సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం..



వీణవంక, ప్రభాత వార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెడ్డిలకు రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయడాన్ని రెడ్డిలంతా హర్షిస్తూ గురువారం వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి రెడ్డిలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్ల కొండాల్ రెడ్డి మాట్లాడుతూ.... దశాబ్ధ కాలంగా పేద రెడ్డిల సంక్షేమ కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఉద్యమాలు చేశామని, 2017 లో జరిగిన రెండవ మహాగర్జన సభకు సిఎం ముఖ్యఅతిధిగా హాజరై మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏర్పాటు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం కార్పొరేషన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పుల్లారెడ్డి, గంగాడి రాజిరెడ్డి, గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మ్యాకల ఎల్లారెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, మిరియాల సమ్మిరెడ్డి, నాగిడి రామ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల రెడ్డి నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వైశ్యులు రుణపడి ఉంటారు



కమలాపూర్, ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల సందర్భంగా తెలంగాణ వైశ్య సమాజానికి మేనిఫెస్టోలో పేర్కొన్న ప్రకారం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండల ఆర్యవైశ్య ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలీ వద్ద సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మునిందర్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి అనుమతినివ్వడం ఆర్యవైశ్యలందరికి గర్వకారణం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటుకు హామీ ఇచ్చిన కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి అనుమతివ్వడం ఆర్య వైశ్యులందంరికి గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి, జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తెలంగాణ వైశ్య జాతి బుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు భూపతి రాజు, కోనిశెట్టి మునీందర్, అధ్యక్షులు నూక సంపత్ కుమార్, ప్రధాన కార్యదర్శులు సుద్దాల కార్తీక్, వెనిశెట్టి పున్నం చందర్, కోశాధికారి వెనిశెట్టి శివ కుమార్, నంగునూర్ సాగర్ బాబు, నాయకులు వీర భద్రయ్య, సాంబమూర్తి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

## కార్పొరేషన్లతో సామాజిక న్యాయం..

జమ్మికుంట, ప్రభాత వార్త:

సిఎం రేవంత్ రెడ్డి, వారి మంత్రి మండలి సర్కార్ కార్పొరేషన్ల ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయానికి శ్రీకారం చుట్టిందని జమ్మికుంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మొలుగూరి సదయ్య పేర్కొన్నారు. కార్పొరేషన్లతో కులాల వారీగా న్యాయం చేకూరుతుందని అన్నారు. వెనుకబడిన వర్గాలకు పెద్దపీట వేయడమే కాంగ్రెస్‌ప్రభుత్వం లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం హామీ ఇచ్చి మర్చిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రస్తుత ప్రభుత్వం చెప్పిన, చెప్పని హామీలను సైతం అమలు చేస్తోందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులున్నాయని, పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్దానాల్లో గెలుస్తామని అన్నారు.

## పిఏసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన కెడిసిసి చైర్మన్



కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో పిఏసిఎస్ నూతన భవనాన్ని కరీంనగర్ జిల్లా కేడిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ నూతన భవన ప్రారంభోత్సవానికి ముందు అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పిఏసిఎస్ నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్, డైరెక్టర్ కృష్ణ ప్రసాద్, కమలాపూర్ మండల పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం

జమ్మికుంట, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం 16 కులాలకు రాష్ట్ర కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన విధంగానే ఆరె కులానికి రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కు ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ ఆధ్వర్యంలో రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని 22 జిల్లాలలో 8 లక్షల ఆరె కులస్థులు ఉన్నామని తెలిపారు. వ్యవసాయ ఆధారిత కుటుంబాలుగా చిరు వ్యాపారస్థులుగా జీవిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ప్రధాన కార్యదర్శి బలేరావు, మనోహార్ రావు, రాష్ట్ర నాయకులు అధర్ సండే నాగేశ్వర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇంగిలే రామారావు, డివిజన్ ఇంచార్జి ఇంగిలే ప్రభాకర్, శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తా



పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తానని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పట్టణంలో 83లక్షలతో కెడిసిసి బ్యాంక్ నూతన భవన నిర్మాణానికి, డిఎంఎఫ్టి 2 కోట్ల 70లక్షల నిధులతో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గట్టపల్లి రోడ్డు వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులకు, 2వ వార్డులో 25లక్షల సిసి రహదారి, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం సుల్తానాబాద్ పాత తాలూకాపై సవతి తల్లి ప్రేమ చూపిందన, సుల్తానాబాద్‌ను ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, రానున్న రోజుల్లో సుల్తానాబాద్ పాత తాలూకాను అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్ రావు, వైస్ చైర్ పర్సన్ బిరుదు సమతా కృష్ణ, అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య, పన్నాల రాములు, దామోదర్ రావు, ఎంపిపి బాలాజీ రావు, సింగల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కౌన్సిలర్లు అనుమాల అరుణ, రాజయ్య, డిసిఓ శ్రీమాల, జిల్లా కో ఆపరేటీవ్ బ్యాంక్ మెనేజర్ సత్యనారాయణ రావు, పింగిలి రమేష్, సీఈవో సంతోష్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## జీరో వన్ జీరో పద్ధతి ద్వారా వేతనాలు చెల్లించాలి



ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ తెలంగాణ ఆదర్శ పాఠశాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా జీరో వన్ జీరో సాధన సమితి ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో మోడల్ స్కూల్ టీచర్స్ ప్లకార్డులతో గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీరో వన్ జీరో సాధన సమితి బాధ్యులు రాజు, బసవయ్య, ప్రవీణ్, అనిల్ మాట్లాడారు. ఉపాధ్యాయులకు జీతాలు ప్రతి నెల 15వ తారీఖున వచ్చినప్పటికీ జీతాలు రాకపోవడం వలన బ్యాంక్ ఈఎంఐలు చెల్లించడం ఇబ్బంది అవుతుందని, అదేవిధంగా ఇంటి అద్దె చెల్లించడానికి కూడా ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో పద్ధతి ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు నర్సింలు, శరత్, దేవేందర్, అనూష, త్రివేణి, ప్రసూన, సుహాసినీ, కళావతి, శైలజ, దేవయ్య ఉన్నారు.

## అభివృద్ధి పేరుతో తరలించడం కార్మిక వ్యతిరేక చర్య

గోదావరిఖని, ప్రభాతవార్త.

అభివృద్ధి పేరుతో కార్మిక కుటుంబాలను తరలించడం కార్మిక వ్యతిరేక చర్యని సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్యఅన్నారు. క్వార్టర్స్ నివాస ప్రాంతాలైన వారి సమావేశంలోయాదగిరి సత్తయ్య పాల్గొని మాట్లాడుతూ సింగరేణి సంస్థలో 30 సంవత్సరాల నుంచి నివాసం కోసం పారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం క్వార్టర్ అలాట్‌మెంట్ ద్వారా తీసుకొని నివసిస్తున్న వారిని అభివృద్ధి పేరిట కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వ్యతిరేక విధానాలను ఖండించారు. కార్మికుల నివాస ప్రాంతాలైన క్వార్టర్స్ మినహాయించి, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన తప్పదని హెచ్చరించారు.



## ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా

గోదావరిఖని, ప్రభాతవార్త.

120 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ వినియోగిస్తే జరిమానా విధించడం జరుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ హెచ్చరించారు. కమిషనర్ ఆదేశాలతో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధూకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది గురువారం కల్యాణ్ నగర్, లక్ష్మినగర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించి, నిషేధిత ప్లాస్టిక్ సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. జ్యూస్ సెంటర్లు, మద్యం దుకాణాల్లో ప్లాస్టిక్ గ్లాసులు వాడవద్దని అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, నగర పాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో రెచ్చ గొట్టే విధంగా పోస్టులు పెడితే చర్యలు తప్పవు

### – ఎస్ఐ శ్రీకాంత్



చందుర్తి, ప్రభాతవార్త.

సోషల్ మీడియా, వాట్సప్ గ్రూపులలో రెచ్చ గొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని చందుర్తి ఎస్ఐ శ్రీకాంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన చిత్రాలు, వీడియోలను పోస్ట్ చేయవద్దని, వ్యక్తిగత దూషణకు దిగడం, అంతర్గత వివరాల గురించి అనవసర పోస్టులు, కామెంట్స్, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తూ రెచ్చ గొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉంటారని అన్నారు. లింగంపేట ఎంపిటిసి రమేష్ రావు కాంగ్రెస్ పార్టీని కించపరిచే విధంగా తప్పు చేయడంతో కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగాయువత వారి భవిష్యత్‌ను అనవసర పోస్టుల ద్వారా బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.

## విద్యార్థి దశలో సమాజ సేవ చేయడం వల్ల

### భవిష్యత్‌లో సేవా దృక్పథం ఏర్పడుతుంది

### గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ ఎల్లంకి శ్రీనివాస్



పెద్దపల్లి, ప్రభాతవార్త:

విద్యార్థి దశలో సమాజ సేవ చేయడం వల్ల భవిష్యత్‌లో సేవా దృక్పథం ఏర్పడుతుందని గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ ఎల్లంకి శ్రీనివాస్ అన్నారు. గాయత్రి డిగ్రీ, పీజి కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం నాల్గవ రోజు గురువారం కొనసాగింది. ఇందులో భాగంగా మారేడుగొండలో గ్రామ సర్వే చేపట్టారు. ఈ సర్వేలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయడం, ఇంకుడు గుంత, మరుగుదొడ్లు, మిషన్ భగీరథ నీటి కులాయి మొదలైన అంశాల గురించి సర్వే చేశారు. కార్యక్రమంలో భాగంగా గాయత్రి విద్యా సంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి దశలో సమాజ సేవ చేయడం వలన భవిష్యత్‌లో సేవా ధృక్పథం ఏర్పడుతుందని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ మోటివేటర్ ఆకుల రమేష్ మాట్లాడుతూ మోటివేషన్ అంటే మనసులో ఉన్న పవర్‌ను బయటకు తీసుకు రావడమని, ఎడ్యూకేషన్ ఇస్ ఆల్ రౌండ్ డెవలప్‌మెంట అని, జీవితంలో నెగిటివ్‌ను తీసేస్తే పాజిటివ్ ఆటోమేటిగ్గా వస్తుందని విద్యార్థులను మోటివేట్ చేశారు. కార్యక్రమంలో మారేడుగొండ స్కూల్ హెడ్ మాస్టర్ జానకి దేవి, ఆర్ఎంపి డాక్టర్ శ్రావణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎం.ఎ.సమద్, అధ్యాపకులు సదానందం, ఆమని, ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లు ఏర్పాటు చేయడం అభినందనీయం



చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర క్యాబినేట్లో 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం అభినందనీయమని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన సందర్భంగా మండల కేంద్రంలో మండల రెడ్డి సంఘం అధ్యక్షులు దూది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు బుధవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని కులాలకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో ఐదు గ్యారెంటీలను ఏర్పాటు చేసి ప్రజల మనస్సును గెలిచారని అన్నారు. భవిష్యత్‌లో తెలంగాణ ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. ప్రతి పక్ష పార్టీ వారు అభివృద్ధిని చూడలేక ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, మ్యాకల గణేష్, ధర్మపురి శ్రీనివాస్, గొట్టె ప్రభాకర్, పొద్దుపొడుపు లింగారెడ్డి, దారం హనమంత రెడ్డి, కనకరాజు, బాణాల రవీందర్ రెడ్డి, సంతపురి బాలు, అజయ్ రెడ్డి తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిక

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సమక్షంలో తెలంగాణ విద్యార్థి విభాగం నాయకులు పరకాల ప్రశాంత్, ఎస్‌కె తాజ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గురువారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెల్లి రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్, నాయకులు జక్కుల దామోదర్ రావు తదితరులున్నారు.



## రాజన్న ఆలయ ఫెస్టివల్ కమిటీ సభ్యులను సన్మానించిన ఈవో

వేములవాడ, ప్రభాతవార్త: రాజన్న ఆలయంలో వైభవంగా నిర్వహించిన మహాశివరాత్రి జాతర విజయవంతంకు కృషి చేసిన ఫెస్టివల్ కమిటీ సభ్యులందరినీ రాజన్న ఆలయ చైర్మన్ గెస్ట్‌హౌస్ నందు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ శాలువా కప్పి గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థానాచారి అప్పాల బీమా శంకర్, ఏఈవోలు జయకుమారి, బి.శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, ఈఓ సిసి ఎడ్ల శివ సాయి ఉన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి మండల కేంద్రంలో 12 లక్షల రూపాయలు పనులకు గౌడ సంఘంకు నాలుగు లక్షల రూపాయలు, రెండవ వార్డు, 13వార్డులో ఎనిమిది లక్షలకు శాసనసభ సభ్యులు మేడిపల్లి సత్యం శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ భూంరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్ కొట్టె అశోక్, మానస, పరిమళ, గంగయ్య, నలుమాచు రామకృష్ణ, కాంగ్రెస్‌పార్టీ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి, కొత్తూరి మహేష్, మహేశుని సంధ్య మల్లేశం, మాదూరి శ్రీనివాస్, దండే జమున క్రిష్ణ, చేపూరి హేమ సత్యనారాయణ, గుర్రం రవీందర్ రెడ్డి, చీకటి కుమరస్వామి, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, కొత్తూరి మహేష్, కదారి శంకర్, మాజీ సర్పంచ్ మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల రాజేందర్, పట్టణ మహిళా అద్యక్షురాలు స్వరూప, మండల అద్యక్షురాలు స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## అంగరంగ వైభవంగా శంబుని జాతర మహోత్సవం

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణంలోని శివకేశవ ఆలయంలో అంగరంగ వైభవంగా శంబుని జాతర మహోత్సవం నిర్వహించారు. ఈ శివకేశవ ఆలయానికి 1100 సంవత్సరాల ఘన చరిత్ర ఉంది. చొప్పదండి పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల భక్తులు ఉదయం నుండి శివున్ని, కేశవుని దర్శనం చేసుకునేందుకు బారులు తీరారు. వచ్చిన భక్తులు జాతర మహోత్సవంలో పాల్గొని వారి కొరికలను తీర్చాలని వేడుకున్నారు. ఈ సందర్బంగా వంశపారంపర్య అర్చకులు వివేకానంద యూత్ క్లబ్ వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలను తీసుకున్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌గుర్రం నీరజ, పలువురు కౌన్సిలర్లు జాతర మహోత్సవంలో పాల్గొన్నారు. శివకేశవున్ని దర్శనం చేసుకున్న అనంతరం సమీపంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారి దర్శనాలను చేసుకున్నారు.

## సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు స్టాఫ్ బాల్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ తెలిపారు. ఈ మేరకు ఈనెల 15 నుండినిర్మల్‌లో నిర్వహించే 8వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్టుబాల్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు నుండి 8వ తరగతివిద్యార్థి పి. అఖిల, కె. అంజలి ఎన్. అక్షిత, ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు రభీయ, జలపతి, జలీల్, సత్యనారాయన, నాగభూషణం, శారద, సమత,రేణుక తదితరులు విద్యార్థులను అభినందించారు.

## ఎల్లమ్మ పట్నాలకు రావాలని ఎంపి బండికి ఆహ్వానం



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని ఈనెల 17 నుండి 20 వరకు నిర్వహించే రేణుక పట్నాల మహోత్సవానికి హాజరు కావాలని చొప్పదండిగౌడ యువజన సభ్యులు బుధవారం కరీంనగర్‌పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌ను కలిసి పట్నాలకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గౌడ యువజన సభ్యులు బత్తిని ప్రశాంత్‌గౌడ్, పూదమరి మధుగౌడ్, బొడిగె గంగరాజుగౌడ్, బొడిగె సాయిక్రిష్ణ గౌడ్, కట్ల ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సంఘం యువజన అద్యక్షునిగా బూర్గు శ్రీకాంత్ గౌడ్

**చొప్పదండి ప్రభాతవార్త:**



చొప్పదండి పట్టణానికి చెందిన బూర్గు శ్రీకాంత్ గౌడ్ అఖిల భారత గౌడ సంఘం మండల యువజన సంఘం అద్యక్షునిగా నియామకం అయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర యువజన అద్యక్షులు గుడిసెల రమేష్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం అయిన బూర్గు శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రెణుక ఎల్లమ్మతల్లి దీవేనలతో సర్దార్ పాపన్నగౌడ్ ఆశయాలను నేరవేర్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. మండల స్థాయి, గ్రామస్థాయి గౌడ యువకులను సంఘటితం చేసిసంఘ నిబందనలకు కట్టుబడి పనిచేస్తానని అన్నారు.ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బూర్గు శ్రీనాథ్‌గౌడ్, జిల్లా యువజన అద్యక్షులు రెవెల్లి గంగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి కృషి

### ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.తెలంగాణ ఉద్యమకారుడు జెఎసి కన్వీనర్ ఎన్నమనేని శ్రీనివాస్‌రావు అనారోగ్యంతో ఉండి టిఆర్ఎస్ ప్రభుత్వంలో తనకు జరిగిన అన్యాయాన్ని గురువారం సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఈ పోస్టును చూసి స్పందించి వెంటనే ఎన్నమనేని శ్రీనివాస్ ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం చేసి,ప్రభుత్వంతో అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉద్యమకారుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.త్వరలోనే ఉద్యమకారులకు చేయూత అందించేందుకు విధి విధానాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు.

======================

## జ్ఞాన సరస్వతి ఆలయంలో యాదగిరి శేఖర్రావు ప్రత్యేక పూజలు



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ట్రస్మా రాష్ట్ర గౌరవ అద్యక్షులు యాదగిరి శేఖర్రావు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి శ్రీ బాష్యం నవీన్‌కుమార్‌లు అర్చన చేసి ప్రత్యేక పూజ నిర్వహించి ఆశీర్వచనాలను అందజేశారు. ఈ సందర్బంగా పదవ తరగతి విద్యార్థుల హాల్‌టికెట్లను అమ్మవారి వద్ద ఉంచి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అందరూ విద్యార్థులు విద్యారంగంలో రాణించి మంచి ఉత్తీర్ణతను సాధించి అశీర్వచనాలను అందజేశారు. అనంతరం అలయ అర్చకులు అయనను ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు.

## 16 కులాల కార్పోరేషన్ ప్రకటించడం హర్షనియం

### – పద్మశాలి సంఘం అద్యక్షులు దండె రాజయ్య

**చొప్పదండి ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం 16 కులాలకు సంబందించి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షనియమని పద్మశాలి కుల సంఘం అద్యక్షులు దండె రాజయ్య అన్నారు. ఈ మేరకు పట్టణంలోని నేతన్న విగ్రహం వద్ద పద్మశాలి, అనుబంద సంఘాల ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాబిషేకం చేసి మాట్లాడారు. గతంలో ఉన్న ప్రభుత్వంతో కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విన్నవించిన ప్రయోజనం కలుగలేదని ఈసారి ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం హర్షనియమని అన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల అద్యక్షులు మచ్చ రమేష్, చేనేత ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యాక్షురాలు దండే రమాదేవి, మండల గౌరవ అద్యక్షులు గ్యాజంగి రాములు, పట్టణ చేనేత సహకార సంఘం అద్యక్షులు అనుమల్ల నర్సయ్య, కుల సంఘం ఉపాధ్యాక్షులు వల్లాల నాగేష్, ఎన్నం మునిందర్, పట్టణ కోశాధికారి దండె లింగన్న,మారంపల్లి నాగభూషణం, జక్కని మల్లేశం, మంచికట్ల విఠల్, దూస కైలాసం, చెట్‌పల్లి శ్రీనివాస్, ఎలిగేటి శ్రీనివాస్, పెంట్టి భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు కళాబృందం నృత్య ప్రదర్శన

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో ముత్తారం ఎస్ఐ ఆది మధుసూదన్ రావు ఆధ్వర్యంలో పోలీసు కళాబృందం నృత్య ప్రదర్శన కార్యక్రమం పేర గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసు కళాబృందం ప్రదర్శన ద్వారా సైబర్ మోసాలు, మూఢ నమ్మకాలు, సాంఘిక దురాచారాలు, రోడు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాలు, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.



అంతేగాకుండా షీ టీం, డయల్ 100, అభయ యాప్, గురించి ఆట పాటల ద్వారా, నాటిక ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్ రావు మాట్లాడుతూ ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లోగుడుంబా తయారు చేయవద్దని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసు శాఖ పని చేస్తుందని, శాంతి భద్రతలకు ఎవరూ భంగం కలిగించిన వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలపై సమాచారం ఉన్న పోలీసులకు అందించాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కళాజాత బృందం కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేశనపల్లిలో సాంస్కృతిక సారధి కళాబృందం అవగాహన



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో గురువారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత, గంజాయి, మాదక ద్రవ్యాలపై పాటల రూపంలో అవగాహన కల్పించారు. బేటీ బచావో బేటీ పడావో అని ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు వివరించారు. యువత చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో నడిచే విధంగా అవగాహన కల్పించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీలు అమలవుతున్న తీరును ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, కోంట్రడ వెంకన్న గౌడ్, ఇల్లందుల మల్లేష్ గౌడ్, సలేంద్ర రాజన్న, డీకొండ శ్రావణ్, బుర్ర శంకర్, కన్నూరి రేణుక, శ్రీవల్లి తదితరులున్నారు.

## పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం...



– రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర ప్రభుత్వం పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు ప్రకటించడం హర్షించదగ్గ విషయం ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి అన్నారు. గత ప్రభుత్వ పాలకులు పెరిక కులస్థులను ఏనాడూ పట్టించుకున్న పాపానపోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖమంత్రి భట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కృషితో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుకు క్యాబినేట్ ఆమోదం తెలపడం పట్ల ముత్తారం మండల ఓబిసి సెల్ పెరిక కులస్థుల తరుపున వారికి అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. అంతేగాకుండా పెరిక కులస్థులు ఆర్థికంగా ఎదిగేందుకు ఈ కార్పొరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ముత్తారం మండల పెరిక కులస్థుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం బసంత్‌నగర్‌లో ఆలయ ఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి తన తండ్రి పరికిపండ్ల సత్యనారాయణ జ్ఞాపకార్థం నిర్మించిన ఆలయ ఫౌండేషన్ ఉచిత కంటి ఆసుపత్రి ఆవరణలో శంకర ఐ హాస్పిటల్ నిపుణుల పర్యవేక్షణలో ఉచిత కంటి వైద్య శిబిరం నేడు శుక్రవారం, రేపు శనివారం రెండు రోజులు ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని సుల్తానాబాద్ ఆలయ ఫౌండేషన్ ఇన్‌ఛార్జి బొల్లి నగేష్ తెలిపారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు, పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ గాజుల శ్యాం ప్రసాద్ పాల్గొంటారని, నిరుపేదలు, వృద్ధులు కంటికి సంబంధించిన సమస్యలు, ఆపరేషన్ అవసరం ఉన్న వారికి ఉచితంగా ఆపరేషన్ చేయబడుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చిత్ర పటాలకు పాలాభిషేకం



వేములవాడ, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి 16 కులాల కార్పొరేషన్‌లలో భాగంగా రెడ్డి కార్పొరేషన్ ప్రకటించిన సందర్భంగా వేములవాడ పట్టణ మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో రాజన్న గుడి ముందు గంజి జైపాల్ రెడ్డి అధ్యక్షతన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. గుడి ముందు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని ఏళ్ల పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు తెలిపి రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు సిఎంకు, క్యాబినేట్ మంత్రులకు, స్థానిక విప్ ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు

నాంపల్లి సింగల్ విండో చైర్మన్ బీరెడ్డి సల్మారెడ్డితోపాటు పాలక వర్గ సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి సింగల్ విండో చైర్మన్ బీరెడ్డి సల్మాన్ రెడ్డి, డైరెక్టర్లు చిలివేరి సత్తయ్య, పాచవేని నాగరాజు సుమారు 20 మందితో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ విప్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. అందరం కలిసికట్టుగా పని చేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గం నుంచి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో వరల్డ్ కిడ్నీ డే

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం వరల్డ్ కిడ్నీను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డయల్ సినీ పాల్గొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. మూత్ర పిండాలు శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో ఒకటని, కిడ్నీలు రక్తంలో ఉన్న మలినాలని మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయని అన్నారు. మంచి ఆహారంతోపాటు 5 నుంచి 6 లీటర్ల నీటిని తాగాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అప్పుడే కిడ్నీలు దెబ్బ తినకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డయాలసిస్ పేషంట్స్ ఇన్‌ఛార్జి రవీంద్రదర్, టెక్నిషియన్లు భూలక్ష్మి, ఆమని, స్రవంతి, పవన్, వినయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

వేములవాడ, కోనారావుపేట, చందుర్తి, రుద్రంగి, బోయినపల్లి, వేములవాడ రూరల్

## వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల వైశ్యుల సంఘం హర్షం

సిఎం, ఉప ముఖ్యమంత్రి, ఐటి మంత్రి చిత్ర పటాలకు పాలాభిషేకం

ముత్తారం, ప్రభాతవార్త.



వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ముత్తారం వైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ముత్తారం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్ర పటాలకు గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గడ్డం శ్రీధర్, ప్రధాన కార్యదర్శి అనంతుల సంతోష్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా వైశ్య సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఆర్యవైశ్యుల చిరకాల కోరిక నెరవేరిన సందర్భంగా పాలాభిషేకం చేసి, స్వీట్లు పంపిణీ చేసుకొని, సంబురాలు జరుపుకున్నారు. కార్పొరేషన్ ఏర్పాటు వల్ల ఆర్యవైశ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని అన్నారు. గత ప్రభుత్వంలో వైశ్యులను ఎన్నడూ పట్టించుకోలేదని, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ముత్తారం మండల వైశ్య సంఘం పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి అరగొండ సమ్మయ్య, కోటగిరి శ్రీనివాస్, ఎల్లంకి సత్యనారాయణ, మల్యాల హనుమయ్య, మల్యాల వెంకట్రాజం, ఎల్లంకి సుమన్, కట్కూరి రవీందర్, నగునూరి మల్లికార్జున్, ఎల్లంకి రాజు, ఎల్లంకి వెంకట రమణ, కుక్కడపు సత్యనారాయణ, కోటగిరి మారుతి, అంజి ప్రసాద్, కజ్జం రమణయ్య తదితరులున్నారు.

## ప్రొసిడింగ్ కాపీ అందజేత



వేములవాడ, ప్రభాతవార్త.

పట్టణంలోని ఆదర్శ అంబేద్కర్ యువజన సంఘం భవన నిర్మాణం కోసం సంఘం కుల సభ్యులు ఎంపీ బండి సంజయ్‌ను నిధులు కేటాయించాలని కోరగా, స్పందించిన ఎంపీ మొదటి విడతలో భాగంగా 3లక్షల రూపాయలను కేటాయించారు. ఈ సందర్భంగా ప్రొసిడింగ్ కాపీని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ చేతుల మీదుగా సంఘం అధ్యక్షులు గుర్రం తిరుపతికి అందజేశారు. ఈకార్యక్రమంలో రేగుల మల్లికార్జున్, దళిత మోర్చ జిల్లా అధ్యక్షులు సంటి మహేష్, సంఘం సభ్యులు సంటి అంజిబాబు, గుండం బాలయ్య, పిట్టల శ్రీనివాస్, పిట్టల గంగాధర్, పిట్టల నర్సయ్య,గుండం నర్సయ్య, భూమయ్య తదితరులున్నారు.

## నేడు బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి పార్లమెంట్ రామగుండం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించనున్నామని, ఈ సమావేశానికి పెద్దపల్లి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి, కార్మిక నాయకులు, స్థానిక నేత కొప్పుల ఈశ్వర్ హాజరవుతున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ తెలిపారు. రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీ ఎంఎం గార్డెన్స్‌లో 10గంటలకు, పాలకుర్తి మండల పరిధిలోని బసంతనగర్ జిఎం గార్డెన్‌లో మధ్యాహ్నం 12గంటలకు సమావేశంఏర్పాటు చేస్తామని తెలిపారు. సాయంత్రం 5గంటలకు స్థానిక తిలక్ నగర్ గౌడ్ విశ్వం కమ్యూనిటీ హాల్‌లో రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 5వ ఇంక్లయిన్ పట్టన పరిధి, తిలక్ నగర్ పట్టణ పరిధి, ఎల్బినగర్ పట్టణ పరిధి నాయకులతో సమావేశం నిర్వహించనున్నామని, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

# అక్రమ నిర్మాణాలు కూల్చివేయటంలో కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేదు

– గతంలో మంథనిలో పి ఎం టి వసూలు చేశారు

– అవినీతిని ప్రోత్సహించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

మంథని - ప్రభాతవార్త



మంథని మున్సిపల్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను మున్సిపల్ అధికారులు కూల్చివేయటం వెనుక కాంగ్రెస్ పార్టీకి ఏలాంటి సంబంధం లేదని టాస్క్‌ఫోర్సు అధికారులు హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేశారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడా ్నల శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని మున్సిపాలిటిలో గత మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ ప్రాంతంలో ఎవరు ఇంటినిర్మాణం చేపట్టిను వారిని బెదిరించి లక్షల్లో డబ్బులు ' పి ఎం టి ' టాక్స్ పేరుతో వసూలు చేశారని వారు పేర్కొన్నారు. ఒక్కొక్క భవననిర్మాణ యజమాని వద్ద నుండి లక్షల్లో డబ్బులు బిఆర్ఎస్‌కౌన్సిలర్లు గుంజారని అలాంటి కౌన్సిలర్లు దొంగే దొంగ అన్నట్లుగా పత్రికా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని వారు అన్నారు. డబ్బులు ఇచ్చేవరకు పనులు జరుగకుండా అడ్డుపడ్డారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు లక్షల్లో డబ్బులు వసూలు చేశారని దమ్ముంటే తాము నిరూ పించటానికి సిద్దంగా ఉన్నామని చర్చకు వస్తారా అని వారు ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అన్నిరకాల వసతులు కల్పిస్తుందని ఇంటిని కూల్చేల అవసరం తమకు లేదన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు అధికారులు నడుచుకున్నారని వారు అన్నారు. మంథని మున్సిపల్ గత పాలకవర్గం ఇష్టారీతిలో అనుమలు ఇచ్చారని సెట్‌బ్యాక్ లేకుండా నిర్మాణాలు చేసినా వారి వద్దనుండి డబ్బులు వసూలు చేసు కున్నారని వారు ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు కాం గ్రెస్ పార్టీపైన ప్రభుత్వం పైన చేసిన తప్పుడు ఆరోపణలను తాము ఖండిస్తున్నామని వారు అన్నారు. హైకోర్టు తీర్పుపైన బిఆర్ఎస్ నాయకులు రాజకీయ రంగు పులు మటం సిగ్గుచేటన్నారు. మున్సిపాలిటిలో జరిగిన అవినీతిపైన కౌన్సి లర్లు చర్చకు సిద్దమా అని వారు అన్నారు. ఈ సమావేశంలో సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, నాయకులు పెంటరి రాజు, ఎరుకల ప్రవీణ్, అజీంఖాన్, కుడుదుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

– అలరించిన విద్యార్థుల నృత్యాలు



**మంథని - ప్రభాతవార్త** మంథని మండలం గుంజపడుగు ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి విద్యార్థులకు గురువారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన స్థానంలో ఉండాలంటే విద్యఒక్కటే మార్గమన్నారు. క్రమశిక్షణతోకూడిన విద్యతో సాధించలేనిది లేదన్నారు. గొప్పగొప్ప విజయాలు సాధించిన వారందరు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని అన్నారు. రానున్న పదవతరగతి పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలని వారు అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల నుండి బదిలీపైన వెలుతున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయలు మల్లెపల్లి తులసీదేవి, రావిశ్రీనివాస్‌ను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, నోడల్ అధికారి హరిప్రసాద్, ఉపాధ్యాయులు శివలీల, కర్రు సురేష్,పోచయ్య, సంగీత, స్వామి, రవిందర్, భూమయ్య, ప్రభాకర్, మాదురి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపైన కక్ష్య సాధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

– జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మంథని - ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపైన కక్ష్యసాధింపు దోరణిలా వ్యవహరిస్తుందని రైతులకు సాగునీరుఅందించ కుండా అన్నదాతను గోసపెడుతుందని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మండలంలోని మైదుపల్లి, కాకర్లపలి ్ల గ్రామ శివారులోని ఎండిపోయిన పంటపొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ల తరువాత మళ్లీ రైతులు నీళ్ల కోసం రోడ్డెక్కారని అన్నారు. నీళ్లు, కరెంటు ఇచ్చి రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆదిశగా అడుగులు వేయటం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న బాషను ఆమోదయోగ్యం కానిదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు రైతుల పక్షాన నిలబడిందన్నారు. ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయిన రైతులకు సరిపడ సాగునీరు అందించామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు రైతుల పొలాలు ఎండిపోలేదన్నారు. నేడు ఎల్లంపల్లి, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల్లో సరిపడ నీరు ఉన్నను రైతులకు సాగునీరు అందించటం లేదన్నారు. మంథని ఎమ్మెల్యే నేడు ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్ననను ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించటంలో స్పందించక పోవటం విడ్డూరమన్నారు. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తుందని ఇప్పటికైన ప్రభుత్వం రైతుల పంటలను కాపాడేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు తగరం శంకర్‌లాల్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాశ్‌రెడ్డి, డైరక్టర్ మాచిడి రాజూగౌడ్, గొబ్బూరి వంశీరాజ్ తదితరులు ఉన్నారు.

# యాదవ సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయటం గర్వకారణం

– మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన యాదవులు

మంథని రూరల్ - ప్రభాతవార్త



యాదవ కూర్మ కులాల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయటం పట్ల తమకు గర్వంగా ఉందని యాదవ సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం మంథని పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీపాదట్రస్టు చైర్మన్ శ్రీనుబాబు చిత్రపటాలకు యాదవ సంఘం నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినేట్ సమావేశంలో 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించి దానిలో యాదవ కుర్మ సంఘం కార్పొరేషన్‌ఏర్పాటు చేయటాన్ని వారు స్వాగతించారు. ఈ కార్పొరేషన్ ద్వార యాదవ కూర్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని చదువుకున్న వారికి ఉపాధి కోసం రుణసదుపాయం ఉంటుందన్నారు. యాదవ కూర్మల అభివృద్ధికి కార్పొరేషన్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ కూర్మ సంఘం జిల్లా నాయకులు కన్నెబోయిన కృష్ణస్వామి యాదవ్, బాస ఆశోక్ యాదవ్, దొరగొర్ల సమ్మయ్య యాదవ్, డివిజన్ నాయకుడు మాదరబోయిన కిషన్‌యాదవ్, బాపు రవి యాదవ్, ఎలకుర్తి మహేశ్‌యాదవ్, మాదరబోయిన సంతోష్ యాదవ్, చంద్ర శేఖం ్యాదవ్, కన్నెబోయిన అరవింద్‌యాదవ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఆసంపల్లికి శ్రీనివాస్‌కు న్యాయవాదుల మద్దతు

– పెద్దపల్లి ఎంపీ టికెట్ కేటాయించాలని వినతి

మంథని - ప్రభాతవార్త



పెద్దపల్లి పార్లమెంటు నుండి కాం గ్రెస్ పార్టీ టికెట్‌ను ప్రముఖ వ్యాపారవేత్త ఆసంపల్లి శ్రీనివాస్‌కు కేటాయించాలని తమ మద్దతు శ్రీనివాస్‌కు ఉంటుందని మంథని, గోదావరిఖని న్యాయవాదులు ఆసంపల్లికి మద్దతు తెలిపారు. గురువారం ఆసంపల్లి శ్రీనివాస్ న్యాయవాదులను కలుసుకుని వారి మద్దతును కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్‌కు కాంగ్రెస్‌పార్టీ టికెట్ కేటాయించాలని టికెట్ కేటాయిస్తే ఆయన గెలుపు కోసం తాము ముందుంటామని చెప్పారు. ఈ సందర్భంగా ఆసంపల్లికి న్యాయవాదులు సంపూర్ణంగా మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో అలిండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ ఉపాధ్యక్షులు, కేంద్ర కమిటి సభ్యులు శైలజ, పెద్దపలి ్ల జిల్లా అధ్యక్షులు గోశిక ప్రకాశ్, మహిళా కాంగ్రెస్ లీగల్‌సెల్ అధ్యక్షురాలు వరలక్ష్మి,ప్రధాన కార్యదర్శి శ్రీలత, మాదిగ లాయర్స్‌ఫోరం ప్రధానకార్యదర్శి పెరుక మనోహార్, లాయర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, న్యాయవాదులు ఇరుగురాళ్ల సంతోష్‌తో పాటు పలువురు న్యాయవాదులు ఉన్నారు. ఈ సందర్భంగా తనకు మద్దతు ప్రకటించిన న్యాయవాదులకు ఆసంపల్లి శ్రీనివాస కృతజ్ఞతలు తెలిపారు.

# సాగునీటి కోసం మంథనిలో రైతుల ధర్నా

మంథని రూరల్ - ప్రభాతవార్త

సాగునీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం పట్టణంలోని పాతపెట్రోల్ బంక్‌వద్ద రైతులు ధర్నా నిర్వహించారు. సాగునీరు రాక రైతుల పంటలు ఎండిపోతున్నాయని తమ పంటలను కాపాడేవిధంగా వెంటనే కాలువల ద్వార సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ రైతులు మూడు గంటల పాటు ఆందోళన చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో సాగునీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు రైతులకు చెప్పే మాటలు చేతలు వేరే ఉంటున్నాయని ఆన్నారు. తమకు సాగునీరు అందించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. తాముచేస్తున్న ఆందోళన వెనుక ఏలాంటి రాజకీయాలు లేవని పంటలు ఎండిపోతున్న రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సారెస్సీ కెనాల్‌ద్వార సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని వారు కోరారు. దాదాపు మూడు గంటల పాటు రాస్తారోకో చేయటంతో బారీగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న మంథని ఆర్డీవో హనుమనాయక్, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ రైతులకు నచ్చజెప్పి రెండురోజుల్లో కాలువల ద్వార సాగునీరు అందిస్తామని చెపి ్ప ఆందోళనను విరమింప చేశారు.



# సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

అన్ని కుల సంఘాల కార్పోరేషన్ల ఏర్పాటుకు మంత్రివర్గంలో తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ పలు కుల సంఘాల నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం ఎదుట కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని కుల సంఘాల అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి టపాసులు పేల్చారు. ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ ఇలాంటి నాయకులు ఉన్నన్ని రోజులు పేద ప్రజలకు ఎలాంటి కష్టాలు రాకుండా ఉండి, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లగా ఎదురు చూస్తున్న బడుగు బలహీనవర్గాలు, వెనుకబడిన తరగతుల వారికి ఇది ఒక సువర్ణ అవకాశమన్నారు. కార్పోరేషన్లు ఏర్పాటు చేయడంపై పలు కుల సంఘాల నాయకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్, మాజీ సర్పంచ్‌లు కటకం శ్రీధర్, అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, ఎంపీటీసీ పర్శరాములు,



కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల రాంచంద్రారెడ్డి, దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, ఓరుగంటి నర్సింలు, మెడ భాస్కర్, ఎర్ర నర్సయ్య, నుసురత్, పంతం సురేష్, అజ్మీరా భాస్కర్‌నాయక్, లచ్చయ్య, కోట భూమయ్యలతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించాలి-వెల్ది హెచ్‌ఎం శ్రీనివాస్



**మానకొండూర్, ప్రభాతవార్త :**

పవద తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచిపేరు ప్రాఖ్యాతలు తీసుకురావాలని వెల్ది ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రపెల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లను తల్లిదండ్రుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముందుగా విద్యార్థులు తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. భయాందోళన చెందకుండా పరీక్షలను బాగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురయ్యయాదవ్‌ను పరామర్శించిన జాతీయ అధ్యక్షుడు రాములుయాదవ్




**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని రంగపేట గ్రామానికి చెందిన వేల్పుల కొమురయ్యయాదవ్ తల్లి ఇటీవల మరణించగా, గురువారం యాదవ హక్కుల పోరాట సమితీ జాతీయ అధ్యక్షుడు మేకల రాములుయాదవ్ కొమురయ్యయాదవ్, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢసానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బండి మల్లేష్‌యాదవ్, మండల అధ్యక్షుడు అట్ల కొండయ్యయాదవ్, మానకొండూర్ మండల గౌరవ అధ్యక్షుడు నల్లంకి కొమురయ్యయాదవ్, రాష్ట్ర కార్యదర్శి రాజుయాదవ్, మంచిర్యాల్ జిల్ల ప్రధాన కార్యదర్శి శ్యాంకుమార్‌యాదవ్, అలుగునూర్ గ్రామ అధ్యక్షుడు శంకర్‌యాదవ్, కరీంనగర్ రూరల్ నాయకుడు కాల్వ శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ముంజంపల్లి గ్రామానికిచెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి తల్లి మృతిచెందగా, ప్రథమ వర్ధంతి వేడుకల్లో గురువారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని మృతురాలి చిత్రపఠానికి పూలమాలలు వెసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుల తాళ్లపల్లి సంపత్‌గౌడ్, తిరుమల్‌రెడ్డి, గస్కంటి సంపత్, బుర్ర శ్రీకాంత్, మర్రి ఓదెలు, ఎడ్ల శ్రీధర్, శంకర్ గుడాల మహేందర్, తిరుపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పది విద్యార్థుల విడ్కోలు

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



పది విద్యార్థుల విడ్కోలు వేడుకలు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మదేవి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒత్తిడికి లోను కాకుండా ప్రతి విద్యార్ధి పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు సాధించాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. విడ్కోలు పురస్కరించుకుని పాఠశాలలో ఏర్పాటు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు శ్వేతకుమారి, దీప్తి, లక్ష్మణ్, ఖాలీల్, అశోక్, జ్యోతి, విజయ, రమణలతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పోరేషన్‌తో పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు

### మండల రెడ్డి సంఘం అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి

### ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటుతో ఎన్నో ఏళ్లుగా ఎదిరిచూస్తున్న చిరకాలవాంఛ ఫలించి, పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని మండల రెడ్డి సంఘం అధ్యక్షులు గడ్డమీది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంత్రి మండలిలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించి సాహసోపేత నిర్ణయాన్ని తీసుకోవడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్రంలో రెడ్డి కార్పోరేషన్ ఏర్పాటు ద్వారా పేద కుటుంబాలలో ఎంతో ఆత్మస్థయిర్యం నింపినట్లుగా ఉందన్నారు. పోటీ పరీక్షలు, ఉద్యోగ నియమాకాలలో రిజర్వేషన్ల ప్రాతిపదికన కాకుండా మెరిట్ ఆధారంగా ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. మెరిట్ విద్యార్థులకు నష్టం జరుగకుండా ఉంటుందన్నారు. రెడ్డిలకు అండగా ఉండే ప్రభుత్వానికి రెడ్డిలు అంతా అండగా ఉంటామని ప్రకటించారు. కార్పోరేషన్ ఏర్పాటు ప్రకటించిన ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ అక్కపల్లి రాజనర్సింహారెడ్డి, మండల రెడ్డి సంఘం కార్యదర్శి కోరెల్లి రామచంద్రారెడ్డి, అర్జున్‌రెడ్డి, చల్ల సంజీవరెడ్డి, మద్దుల మల్లారెడ్డి, దామోదర్‌రెడ్డి, అంజిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, రాఘవేందర్‌రెడ్డిలతో పాటు మండలంలోని పలు గ్రామాల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని విమర్శించే స్థాయి రసమయికి లేదు

### -బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు రాపాక ప్రవీణ్

**మానకొండూర్, ప్రభాతవార్త :**



బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్‌ను విమర్శించే స్థాయి మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు లేదని బీజేపీ మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ అన్నారు. కరీంనగర్ బిఆర్ఎస్ సభలో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం బీజేపీ మానకొండూర్ ఆధ్వర్యంలో రసమయి బాలకిషన్‌కు చీరే, సారేను ప్రధానం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాపాక ప్రవీణ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే హోదాలో ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. ఇద్దరు భార్యలు ఉన్న రసమయి రామభక్తుడు ఎలా అవుతాడని, విమర్శించారు. ఇకపై చిల్లర రాజకీయాలు చేస్తే మానకొండూర్ ప్రజలు రోడ్డుమీద నగ్నంగా ఊరేగిస్తారన్నారు. ఈ కారయక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు వ్యాట లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మార్కొండ రమేష్‌పటేల్, బీజేవైఎం మండలాధ్యక్షుడు భాషబోయిన ప్రదీప్‌యాదవ్, ఉపాధ్యక్షుడు కొండ్ర వరప్రసాద్, కాల్వ సాయికుమార్, నాయకులు నందగిరి బలరాం, మచ్చ రవీందర్, కోల శ్రీనివాస్, జంగిలి రాకేష్,, ఆరెపల్లి సునంద్, పాకాల దేవేందర్‌రెడ్డి, బుర్ల బన్ను, కోటి, మహేష్ పాల్గొన్నారు.

## 20క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో అక్రమంగా ఒకరి ఇంట్లో నిల్వచేసిన 20క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నట్లు గురువారం గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీపూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో ఒకరి ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యాన్ని నిల్వచేసి తరలిస్తున్నారని సమాచారం మేరకు పోలీసులు గ్రామానికి చేరుకొని తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని వాహనాన్ని పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ 20క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. మానకొండూర్ సీఐ మాదాసు రాజ్‌కుమార్ తెలిపారు.

## లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టీ షర్టు పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని వెల్ది ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుతున్న 6నుండి 9వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ కరీంనగర్ ఆధ్వర్యంలో టీషర్టులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ లయన్ రాజిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెలి శ్రీనివాస్, లయన్ సభ్యులు వసంతకుమారి, శశికళ, విమలదేవిశంకం్రప్రసాద్,

## అభివృద్ధి పనులకు బిజెపి నాయకుల భూమిపూజ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం లోని పలు గ్రామాలలో కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ నిధుల ద్వారా మంజూరయిన పలు అభివృద్ధి పనులకు బిజెపి నాయకులు గురువారం భూమిపూజ నిర్వహించారు. వివిధ కుల సంఘాల అభివృద్ధికై ఎంపీ నిధుల ద్వారా రూ. 30లక్షలు మంజూరు కాగా ఆయా పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అన్ని కుల సంఘాల ప్రజలు ఎంపీగా బండి సంజయ్ కుమార్‌ను భారి మెజార్టీతో గెలిపించుకుని తరిగి ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ చేసేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మండల శాఖ అధ్యక్షులు గంట అశోక్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ యాదవ్, నాయకులు సత్యనారాయణ, గణేష్‌రెడ్డి, ప్రమోద్, వంగ రాజు, శ్రావణ్ యాదవ్, ప్రవీణ్, అన్వేష్‌లతో పాటు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మానేరు నదిపైన మరో వంతెనకు మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం

**- వెంకటాపూర్ నుండి దామెరకుంట మధ్య వంతెన నిర్మాణం**

**- ఆరెంద మూలమలుపు వద్ద సుందరీకరణ - రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని నియోజకవర్గంలో అభివృద్ధి శరవేగంతో పరుగులు పెడుతుంది వంద రోజులు గడవకముందే వందలకోట్ల నిధులతో అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం చుడుతున్నారు. దీనిలో భాగంగానే మంథని మండల ప్రజల చిరకాల కోరికగా ఉన్న వెంకటాపూర్ దామెరకుంట మధ్యలో ఉన్న మానేరు నదిపైన వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దీనికోసం అవసరమైయ్యే ప్రతిపాదనలు, ప్రణాళికలను అధికారులు తయారు చేస్తున్నారని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. బుధవారం రాత్రి మల్హర్ మండల పర్యటన ముగించుకుని మంథని వస్తు మార్గమధ్యలో వెంకటాపూర్ క్రాస్‌రోడ్డు వద్ద ఆగిన మంత్రి వెంకటాపూర్ మూల మలుపు వద్ద భవిష్యత్తులో ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా ఈ ప్రాంతాన్ని మరింత వెడల్పుగా చేసి రోడ్డు మధ్యలో సుందరీకరణ పనులు చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా దూరం నుండి డివైడర్లను విశాలంగా నిర్మించాలని సూచించారు. ఎలాంటి బారీ వాహనాలైన సునాయసంగా వెళ్లే విధంగా ఉండాలన్నారు. అదేవిధంగా ఆదివారంపేట నుండి అడవిసోమన్ పల్లి వరకు రూ. 45కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న వాటిని మంత్రి పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని కంట్రాక్టర్‌ను సూచించారు. వెంకటాపూర్ నుండి దామెరకుంట వరకు డబుల్‌రోడ్డు మధ్యలో మానేరు నదిపైన వంతెన నిర్మాణం చేపట్టనుండటంతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఆయన వెంట వెంకటాపూర్ మాజీ ఎంపిటిసి కుడుదుల వెంకన్నతో పాటు ఆర్‌అండ్‌బి అధికారులు ఉన్నారు.

# లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాకు వచ్చేసిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీస్ సిబ్బందికి సహాయంగా సిఐఎస్‌ఎఫ్ కంపెనీ కేంద్ర సాయుధ పోలీసు బలగాలు జిల్లాకి రావడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర బలగాల అధికారులు జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల్లో కేంద్ర బలగాలు జిల్లా పోలీసులతో కలిసి ఎన్నికల ముందు, పోలింగ్ రోజు ,ఎన్నికల తరువాత ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా నియంత్రించడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లలో, రూట్ బందోబస్తు, స్ట్రాంగ్ రూమ్, కీలకమైన పాయింట్‌ల వద్ద సెంట్రల్ ఫోర్స్ సిబ్బందిని ఉంచడం జరుగుతుందన్నారు. లోకల్ పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎలాంటి గొడవ లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి ప్రతి అధికారి కృషి చేసి ఎన్నికల విజయవంతం చేయాలని అన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్ నిర్వహిస్తూ ప్రజలకు భద్రత భావాన్ని కలిగించాలని అన్నారు. ఎన్నికల పరంగా, సదుపాయాల పరంగా ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లాలో ఉన్న పోలింగ్ స్టేషన్ వివరాలు, చెక్‌పోస్టులు, జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితుల గురించి సిఐఎస్‌ఎఫ్ అధికారులకు ఎస్పీ వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆర్ భీంరావు, సిఐఎస్‌ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సతీష్‌కుమార్, ఇన్స్పెక్టర్ సచిన్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**- అనుపురంలో స్వశక్తి మహిళా సంఘాలకు ఇస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన కలెక్టర్**



**వేములవాడ రూరల్, ప్రభాత వార్త:** మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ వేములవాడ మండలం అనుపురం గ్రామంలో నాబార్డ్ వారి సౌజన్యంతో స్వశక్తి మహిళా సంఘాలకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మిల్లెట్స్ తినుబండారాల తయారీ, టైయిలరింగ్ పై అందిస్తున్న శిక్షణ కార్యక్రమాలను అదనపు జిల్లా కలెక్టర్ పి. గౌతమితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా స్వశక్తి మహిళా సంఘాలతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. మిల్లెట్స్ వినియోగించుకోని తయారు చేసిన తినుబండారాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనం తయారు చేసే మిల్లెట్ తినుబండారాలకు బహిరంగ మార్కెట్ లో ఉన్న డిమాండ్, మార్కెటింగ్ చేయు విధానం పై కలెక్టర్ చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు సహకరించడానికి పలు పథకాల నుండి తక్కువ వడ్డీకి, సబ్సిడీ రుణాలు మంజూరు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని వ్యాపారాలు చేస్తూ పెద్ద ఎత్తున ఆర్థికంగా ఎదగాలని కలెక్టర్ సూచించారు. అనంతరం టైయిలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళల వివరాలు, టైయిలరింగ్, ఫ్యాషన్ డిజైన్ లో అందిస్తున్న శిక్షణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు 2 నెలల పాటు టైయిలరింగ్ లో పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన తర్వాత నైపుణ్యాలను బహిరంగ మార్కెట్ లో ప్రణాళిక తో వినియోగించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు యూనిఫాంలు, గురుకుల పాఠశాలలలో చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫాంలను కుట్టే బాధ్యత మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగిస్తుందని తెలిపారు. మహిళా సంఘాలు ప్రైవేట్ మార్కెట్ లో అందుబాటులో ఉన్న ఆర్డర్లను సైతం తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి పట్టణాలలో ఉన్న వస్త్ర పరిశ్రమలతో అనుసంధానం అవ్వాలని, మార్కెట్ లో మన నైపుణ్యాలను పక్కాగా మార్కెటింగ్ చేసుకోవాలని, వి హబ్ వంటి సంస్థలను వినియోగించుకుని ప్రైవేట్ ఆర్డర్లను సైతం చేజిక్కించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శేషాద్రి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వివిధ రకాల చేపల పెంపకం జరిపేలా దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, ప్రభాతవార్త:** జిల్లాలో వైవిధ్యమైన వివిధ రకాల చేపల పెంకం జరిగేలా అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రధాన మంత్రి మత్స్య సంపదయోజన పథకంపై నిర్వహించిన డిఎల్‌సి సమావేశానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ పథకం ద్వారా జిల్లాలో 2023-24 సంవత్సరానికి రూ. 7లక్షల యూనిట్ వ్యయంతో నూతనంగా చెరువుల కొరకు ఇద్దరు, రూ. 3లక్షల యూనిట్ వ్యయంతో ఆటోరిక్షాల కొరకు ముగ్గురు దరఖాస్తులను సమర్పించగా వారిని అర్హులుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. పిఎంఎంఎస్‌వై పథకం ద్వారా 2020-21, 2021-22లలో అందించిన 12 రకాల కాంపోనెంట్స్ వివరాలను, యూనిట్ వ్యయం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అందిస్తున్న సబ్సిడి, లబ్ధిదారునికి చేకురుతున్న లాభం తదితర విషయాలను గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు, జిల్లాలో మంజూరై ప్రస్తుతం నిర్వహించబడుచున్న యూనిట్లను పరిశీలిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా పథకం ద్వారా చేకురే లాభాలు, ఆధాయ మార్గాలు, నష్ట నివారణా చర్యలను గురించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైతులకు నిర్వహణలో అవసరమైన మెలకువలను, సహకారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ దేవేందర్, ట్రెడిషనల్ ఫిషర్ మెన్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటు






మొదటి పేజి తురువాయి..

గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్రస్థాయి ఉన్నత అధికారులతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమంలో బాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ భాద్యతలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతి ప్రభుత్వ పథకాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను సత్వరమే ఏర్పాటు చేయాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల స్కూల్ యూనిఫామ్ కుట్టే భాధ్యతను స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయించామని, జిల్లాలో ఉన్నవిద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాంలో కుట్టే సామార్థ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వారికి వెంటనే ఆర్డర్ ఇవ్వాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీటి సౌకర్యం, తరగతి గదుల మైనర్, మేజర్ మరమ్మత్తులు, నిరుపయోగంగా ఉన్న టాయిలెట్లను ఉపయోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, తరగతి గదికి విద్యుత్ సౌకర్యం కల్పన వంటి మౌలిక వసతుల అమ్మ పాఠశాల కమిటీల ద్వారా జూన్ 10 వరకు కల్పించాలని తెలిపారు. యూడిఐఎస్‌ఈ 2023 డేటా ప్రకారం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి కలెక్టర్లు వెంటనే పరిపాలన అనుమతులు మంజూరుచేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల వద్ద 25 వేల రూపాయలు వరకు ఎమర్జెన్సీ నిధులు వినియోగించవచ్చని, పాఠశాలలో చేపట్టిన పనులకు లక్ష రూపాయలు వరకు ఎంపిడివో పరిశీలించి బిల్లులు చెల్లిస్తారని, లక్షకు పైగా పనులకు ఎం బుక్‌లను పరిశీలించి జిల్లా కలెక్టర్ చెల్లింపులు చేస్తారని, అవసరమైన నిధులు, కలెక్టర్ వద్ద అందుబాటులో ఉంచుతామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, గురుకులం పాఠశాలలో చదివే విద్యార్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన టైలరింగ్‌లో ప్రావీణ్యం గల మహిళా సంఘాలను గుర్తించి వెంటనే ఆర్డర్ ప్లేస్‌చేయాలని, సకాలంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు అందే విధంగా అవసరమైన సహకారం మహిళా సంఘాలకు అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం ఏకరూప దుస్తుల కుట్టు పురోగతిని పరిశీలించాలని ప్రతి విద్యార్థి సైజులను పక్కాగా తెలుసుకొని దానికి అనుగుణంగా ఏకరూప దుస్తులు కుట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సంపత్‌రావు, సిపివో పూర్ణచందర్, మైనింగ్ అధికారి రాథోడ్ విజయ్‌కుమార్, మెప్మా పిడి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓ సూపర్ వైజర్లతో సమీక్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గంలోని బిఎల్‌ఓ సూపర్ వైజర్లతో ఎన్టీపీసీ మిలినీయం హాల్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, ఫామ్ పెండెన్సీ, షిఫ్టింగ్, బిఎల్‌ఓల ఇంటింటి సర్వే నూతన ఓటరు కార్డుల పంపిణీ, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్ విజయ్, తిరుపతి తదితరులున్నారు.



## సముద్రాలింగాపూర్‌లో తాళం వేసిన ఇంట్లో చోరి

**13 తులాల బంగారం, 12 తులాల వెండి, రూ. 50వేలు అపహరణ**



చోరి జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న ఎల్లారెడ్డిపేట సీఐ

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండలం సముద్రాలింగపురం గ్రామానికి చెందిన మోతే స్వాతి ఇంట్లో బుధవారం రాత్రి చోరి జరిగింది. తాళం వేసిన ఇంటి తాళాలు పగులకొట్టి గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోని విలువైన వస్తువులను ఎత్తుకేళ్లారు. తన ఇద్దరు కూతుళ్లు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జ్ఞానదీప్ ఉన్నత పాఠశాలలో చదువుతుండి పాఠశాలలో జరిగిన వార్షికోత్సం వేడుకలకై ఇంటికి తాళం వేసి వెళ్లారు. గురువారం తిరిగి వచ్చే సరికి ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి వెళ్లి చూడగా ఐదు తులాల బంగారు గొలుసు, రెండు తులాల బంగారు కమ్మలు, బంగారు చైన్, రెండు తులాల బంగారు చేతి రింగులు, రెండు జతల జంగారు కమ్మలతో కలిపి 13 తులాల బంగారం, 12 తులాల వెండి, రూ. 50వేల నగదు అపహరించుకపోయినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బీరువాలోని బట్టలు అన్ని చిందర వందర చేసినట్లు తెలిపారు. భర్త నరేందర్‌రెడ్డి ఉపాధికై దుబాయ్ వెళ్లగా స్వాతి బీడి కార్మికురాలుగా పనిచేస్తుంది. ఇదే రోజు రాత్రి గ్రామంలో మరో రెండు ఇండ్లలో చోరి జరిగినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై రామ్మోహన్‌లు దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. క్లూస్ టీంను రప్పించి ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



ఇబ్రహీంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త:-

మండలంలోని వర్షకొండ ప్రాథమిక పాఠశాల, ఎస్సీ కాలనీలో గల ప్రాథమిక పాఠశాలలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రత్యేక చొరవతో ఓఎన్ జి సి ద్వారా సి ఎస్ ఆర్ ఐఐటి కాన్పూర్ వారిచే అభివృద్ధి చేయబడ్డ ఎడ్యుకేషనల్ డెస్కులతో కూడిన స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బిజేపి మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇంచార్జి దగ్గుల అశోక్, బీజేపీ సీనియర్ నాయకులు చెక్కిల్ల దశరథ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మతోన్మాత ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



గోదావరిఖని, ప్రభాతవార్త.

సిపిఐఎంఎల్ న్యూడెమో క్రసీ జిల్లా, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు యు.రాములు పోరాట స్ఫూర్తితో బిజెపి మతోన్మాత ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ఐఎఫ్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.కృష్ణ పిలుపునిచ్చారు. యు.రాములు 20వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని మున్సిపల్ టి.జంక్షన్‌లోని రాములు స్మారక స్థూపం వద్ద యు రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. సిపిఐఎంఎల్ జిల్లా నాయకులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ఎ.వెంకన్న, బి.అశోక్, చిలుక శంకర్, ఎం.దుర్గయ్య, టౌన్ నాయకులు కె.ధర్మేందర , సిహెచ్.అబేద్నగో, ఎడ్ల రవి, తిప్పని రాంకీ, ఓ.సుధాకర్, బి.రఘు, కోడిపుంజుల భూమేష్, రాజకొమురయ్య, రాజేశం, మర్రి శ్రావణ్, డి.నర్సయ్య తదితరులున్నారు.

## గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలోని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో తహశీల్దార్‌కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, బిఎల్‌ఓల ఇంటింటి సర్వే, నూతన ఓటరు కార్డుల పంపిణీ అంశాలపై పార్టీ ప్రతినిధులతో చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్, డిప్యూటీ తహశీల్దార్లు ఎం.తిరుపతి, ఎన్.విజయ్ తదితరులున్నారు.

## రత్నాకర్ రావు, కోమొరెడ్డి సేవలు మరువలేనివి

మెటుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాజీ మంత్రి జువ్వాడి రత్నాకల్ రావు, మాజీ ఎమ్మెల్యే కోమొరెడ్డి రాములు సేవలు మరువలేనివి అని పట్టణంలో వారి విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మెటుపల్లి పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెటుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వర్గీయ రత్నాకర్ రావు, కోమొరెడ్డి రాములు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు, చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు మర్రి సహదేవ్, యామ రాజయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం ఆరోగ్యానికి మేలు

మెటుపల్లి, మార్చి 13, ప్రభాతవార్త:-



గర్భిణీ స్త్రీలు, శిశువులకు సరైన పోషకాహారం అందించడం వారి ఆరోగ్యానికి వెంతో మేలు జరుగుతుందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ హైమది బేగం తెలిపారు. మెటుపల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాల్లో భాగంగా పోషణ పక్షం కార్యక్రమాన్ని హైమది బేగం ఆద్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు పోషకాహారం గురించి వివరిస్తూ రోజువారీ ఆహారంలో ఆకు కూరలు, చిరుధ్యాన్యాలు పండ్లు చేర్చుకోవాలని పేర్కొన్నారు. శిశువు ఆరోగ్యం ఆహారం పై శ్రద్ధ చూపాలని అన్నారు. పిల్లలకు విధ్యను అందించడానికి లర్నింగ్ కార్నర్స్, ప్రత్యేక బొమ్మలు ఉపయోగించడం, గర్భిణీలకు శ్రీమంతం, అక్షరాభ్యాసం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్స్, పాల్గొన్నారు.

## భూములు ఆన్లైన్లో ఎక్కించాలని తాహసిల్దార్ వినతి

ఇబ్రహీంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త



గతములో మాకు ఇచ్చిన భూములు వివరాలు ఆన్లైన్లో ఎక్కించాలని కోరుతూ తిమ్మాపూర్ తండావాసులు గురువారం తహసీల్ధార్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని తిమ్మాపూర్ తండాకు చెందిన గిరిజనులకు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సుమారు 25 మందికి పోడు భూములు పట్టాలు ఇచ్చారు. అప్పటి నుంచి భూమిలో సాగు చేసుకుంటున్నారు. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి పేరుతో ఆన్లైన్లో నుంచి పేర్లు తొలగించారు. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చె ఎలాంటి ఆర్థిక వనరులు మాకు అందడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు భూముల వివరాలు ఆన్లైన్లో ఎక్కించి భూములపై పూర్తి హక్కులు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో మోతిలాల్, రమేష్, పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి

– జడ్పీటిసి నాగం కుమార్

చందుర్తి, ప్రభాతవార్త.

అభివృద్ధి, సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని చందుర్తి జడ్పీటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంతోపాటు సనుగుల, కిష్టంపేట, రామారావుపల్లి గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటిసి నాగం కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. చందుర్తి ఏడవ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి ఐదు లక్షలు, మున్నూరు కాపు సంఘ ప్రహారీ గోడకు 4లక్షల రూపాయలు, సనుగుల, కిష్టంపేట గ్రామాలకు ఐదు లక్షల చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎంపిటిసిలు మ్యాకల గణేష్, పులి రేణుక సత్యం, నాయకులు ముస్కు ముకుంద రెడ్డి, బొల్లిపల్లి చిరంజీవి, సురేందర్ రావు, ఎగోలపు అంజయ్య, ఎగోలపు శ్రీనివాస్, పోతగంట రంజిత్, బండారి శేఖర్, దేవ స్వామి, అజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏగోలపు కిష్టస్వామి, లక్ష్మారెడ్డి, రఘుపతి, దేవరాజు తదితరులున్నారు.

## అభివృద్ధి పనులకు భూమి పూజ

ఇబ్రహీంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త:-



మండలంలోని వర్ష కొండ గ్రామంలో అభివృద్ధి పనులకు ఎంపీపీ జాజాల భీమేశ్వరి, జడ్పీటీసి కంఠం భారతిలు గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చొరవతో రాజ్యసభ సభ్యుడు జోగినిపెల్లి సంతోష్ కుమార్ ఎంపీ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. గ్రామంలో వ్యవసాయ మార్కెట్లో డ్రైనేజ్‌కి ఐదు లక్షల, బిసి కాలనీలో బోరు మోటర్‌కు రెండు లక్షల కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, నాయకులు కంఠం రమేష్, దొంతుల తుకారం మరియు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని వాటర్ ప్లాంట్‌లపై చట్టపరమైన చర్యలు

– కమిషనర్ మోహన్

మెట్పల్లి అర్బన్, మార్చి 14, ప్రభాతవార్త:-



మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ ఆదేశాలతో ఇన్చార్జ్ సారిటరి ఇన్స్పెక్టర్ ప్లాంట్లపై దాడులు నిర్వహించడం జరిగింది కమిషనర్ గారు మాట్లాడుతూ ఐఎస్ఐ లైసెన్స్ లేకుండా నిర్వహించే వాటర్ ప్లాంట్‌లకు మూడు వాటర్ ప్లాంట్లకు ఒక్కక్కరికి 1500 చొప్పున జరిమానా విధించడం అయినది 15 రోజుల గుడువు ఇస్తున్నాం ఐఎస్ఐ మార్క్ ఉన్న లైసెన్స్ తీసుకొని వాటర్ ప్లాంట్ నడపాలని తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా వాటర్ అమ్మినచో కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎనవ్వరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ నాయక్ నిజాం పాల్గొన్నారు.

## చంపుతానని బెదిరించిన వ్యక్తిపై ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం, మార్చి 14, ప్రభాతవార్త:-

మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ భత్తు నేరెళ్ళ దేవేందర్ పై ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ పార్టీకి చెందిన టిపిసిసి కో కన్వీనర్ కట్ట మనోజ్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీకంగా పని చేస్తున్నందున తనకు రాజకాయ ప్రత్యర్థిగా ఎదుగుతున్నాడనే ద్వేషంతో తనను రాజకీయంగా ఎదుర్కోలేక చంపుతానని చెదిరింపులకు గురి చేస్తున్నాడని, అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు రక్షణ కల్పించాలని ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌కు ఫిర్యాదు చేసినట్లు కట్ట మనోజ్ యాదవ్ తెలిపాడు

## భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

సిరిసిల్ల ఎమ్మెల్యే తారక రామారావు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని, ఆయన త్వరగా కోలుకోవాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ స్థానిక భక్తాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే తారక రామారావు త్వరగా కోలుకొని ప్రజా సేవలో ఉండాలని వారు ఆ భగవంతున్ని వేడుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు స్వామి, రాజు, నవీన్, శ్రావణ, సుఎజ్, నరేష్, తిరుపతి తదితరులున్నారు.

## ఇంటిమేషన్ లెటర్ అందజేత

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో ఎస్సీ మాదిగ మహిళా కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ నిర్మాణంకు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఎంపీ నిధుల నుంచి 3లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ మేరకు బిజెపి కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు వరి వెంకటేష్, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు చీకోటి మహేష్‌ల ఆధ్వర్యంలో ఆ నిధుల మంజూరుకు సంబంధించి ఇంటిమేషన్ లెటర్‌ను సంఘం సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, బిజెపి నాయకులు ఒరుగంటి సత్యం, బాల్ రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు వరి వెంకటేష్, బిజెపి గ్రామ బూత్ అధ్యక్షులు చీకోటి మహేష్, నాంపల్లి కనకయ్య, మామిళ్ల బిక్షపతి, తదితరులున్నారు.

## పదవతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి





ఎలిగేడు, ప్రభాతవార్త :

మార్చి 18 నుండి జరిగే పదవతరగతి పరీక్షలకు ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇన్చార్జి ఎంఈఓ కవిత తెలిపారు. జడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి పది మంది అమ్మాయిలు 24 మంది అబ్బాయిలు ధూళికట్ట జెడ్పిహెచ్ఎస్ పాఠశాల నుండి 12 మంది అమ్మాయిలు 20 మంది అబ్బాయిలు సుల్తాన్‌పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి 11 మంది అమ్మాయిలు 11 మంది అబ్బాయిలు మొత్తం 88 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదవతరగతి పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష హాల్లో ఫ్యాన్లు ట్యూబ్లైట్లు మంచి నీటి సౌకర్యం నిరంతరం విద్యుత్ సరఫరా 150 డెస్కులను ఏర్పాటు చేసినట్లు ఎలిగేడు జడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయుడు దేవేందర్‌రావు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు పరీక్షా పేపర్లు ఉండే గదిలో సీసీ కెమెరా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

## బుర్ర కొండయ్య కుటుంబాన్ని పరామర్శించిన నల్ల



ఎలిగేడు, ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర కొండయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం నల్లా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నల్ల మనోహర్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వీరి వెంట కవ్వంపల్లి నారాయణస్వామి, విరేశం, లచ్చయ్యలు ఉన్నారు.

## యువతకు ఆదర్శం బుర్ర కొండయ్య గౌడ్

ఎలిగేడు, ప్రభాతవార్త :

భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు, తాడిత పీడత వర్గాలకే కాక యువతకు బుర్ర కొండయ్యగౌడ్ ఆదర్శమని భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినేపల్లి నాగరాజు అన్నారు. గురువారం బుర్ర కొండయ్యగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించి అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తాటిపల్లి సతీష్‌బాబు, కేశెట్టి లక్ష్మణ్, కుమార్, పాత శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం కోశాధికారి కేశెట్టి నాగభూషణం తదితరులు ఉన్నారు.



## విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాలలో ముందు ఉండాలి

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి శ్రీ సరస్వతి విద్యాలయంలో సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పిటిసి మండల తిరుపతిరెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు ప్రయోగాలను తిలకించి వాటి ఉపయోగాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీపీ, జడ్పీటీసీ లను పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్ శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడంతో పాటు నైపుణ్యంగా, సాంకేతికంగా ఆలోచింప చేయడం కొరకు సైన్స్ ఫెయిర్లు ఎంత గానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని పిల్లలు 100 ప్రాజెక్టులు స్వయంగా తయారు చేసి ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సబ్బని ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని స్థానిక కమ్యూనిటీ హాల్‌లో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఏరియా సేవా అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ, ఆర్జీ 2 జిఎం ఎల్‌వి. సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ఎన్నో విజయాలు సాధిస్తున్నారని, సంస్థలో కూడా మహిళలు అన్ని విభాగాలలో పని చేస్తూ తమ సత్తాను చాటుతున్నారని, అలాగే రాష్ట్రంలో కూడా ఎన్నో అత్యున్నతమైన పదవులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, వారి స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో విజయం సాధించాలని, సింగరేణి సంస్థలో కూడా మహిళా ఉద్యోగులు పెరుగుతున్నారని అన్నారు. అనంతరం మహిళలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ జిగురు రవీందర్, సిఎంఓఎఐ ప్రతినిధి రాంరెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి. రాజేంద్ర ప్రసాద్, కెవాణి శ్రీనివాస్ రెడ్డి, స్వరూప రాణి రవీందర్, జి. సుజాత రాజేంద్ర ప్రసాద్, జి. కల్పన సదానందం, గౌతమీ, డివైపిఎం వేణుగోపాల్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్‌రెడ్డి, సేవా కో ఆర్డినేటర్ బి. దేవారెడ్డి, ఆర్జీ 2 ఏరియాలో పని చేస్తున్న మహిళా ఉద్యోగులు, లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా మహిళలు, ఫ్యాకల్టీ మహిళలు, యైటింక్లయిన్‌కాలనీ, పోతనకాలనీ మహిళలు పాల్గొన్నారు.

## పలు సేవా కార్యక్రమాలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మనాలీ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా 11వ డివిజన్ కార్పొరేటర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్, జీఎం ఆఫీస్ షెల్టర్, 5వ ఇంక్లయిన్, విఠల్ నగర్, పోస్టాఫీస్ వద్ద నిరాశ్రయులకు బిర్యానీ ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు కందునూరి రామస్వామి, మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి. షుకూర్, ఈర్ల రాజమల్లు, ములకుంట్ల మౌనిక, శనిగరపు స్వామి, యాసాల శేఖర్ తదితరులున్నారు. కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అష్రఫ్ ఆధ్వర్యంలో రామగుండంలోని తబితా ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో 20వ డివిజన్ అధ్యక్షులు సిరిశెట్టి సతీష్, 21వ డివిజన్ కార్పొరేటర్ సలీం బేగ్, మాజీ కార్పొరేటర్ నస్రిన్ మహమ్మద్, నాయకులు పాల్గొన్నారు.



## వ్యవసాయ క్షేత్రంలో రైతులు క్షేత్ర సందర్శన



జూలపల్లి, ప్రభాతవార్త :

రైతులు క్షేత్ర సందర్శన, ఈ మేరకు గురువారం రోజున జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాల మేరకు జూలపల్లి మండల కేంద్రంలోని కూరగాయల రైతు మెండె మల్లేశం వ్యవసాయ క్షేత్రంలో పెద్దపల్లి మండల రైతులు క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కూరగాయలు, వాటి సాగు లాభాలు గురించి, సంప్రదాయ వరి పంటల నుండి కూరగాయల పంటకు సాగును మార్చడం, పంట మార్పిడి గురించి రైతులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల వ్యవసాయ అధికారిణి టి. ప్రత్యూష, ఏఈవో లు కిరణ్మలు, శ్రీవాని, రాకేష్‌లు, పెద్దపల్లి మండల వ్యవసాయశాఖ అధికారి అలివేణి, ఏఈవోలు వినయ్, శిరీష, శ్వేత, కల్పన, సువర్చల, స్పందనలు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ



ఎలిగేడు, ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో గురువారం ఎంపీపీ తానుపర్తి స్రవంతి మోహన్‌రావు ఆరోగ్య ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నర్సాపూర్‌లో నూతన గ్రామపంచాయతీ నుండి విధులు నిర్వహిస్తున్నందున పాత భవనం ఖాళీగా ఉండడంతో మాజీ సర్పంచ్ స్వప్న, ఎంపిటీసీ ప్రేమలతల సహకారంతో సున్నము వేయించి ఆరోగ్య ఉపకేంద్రాన్ని వాడడానికి సౌలభ్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై. భాస్కర్‌రావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ యశశ్రీ, వైద్యాధికారి నిస్సి క్రిస్టినా, ఏఎన్ఎంలు శారధ, అమృత, అంగన్వాడీ, కార్యకర్త సూర్యకళ, మాజీసర్పంచి మండిగ రాజనర్సయ్య, సెక్రటరీ, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 14 వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా జరిగాయని తెలిపారు. ఇంటర్ పరీక్షలు సజావుగా నిర్వహించడంలో విధులు నిర్వర్తించిన అధికారులందరినీ ఆమె అభినందించారు. మొత్తం 24 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరిగిందని, ప్రతి పరీక్షా సెంటర్‌లో పోలీసు బందోబస్తు కల్పించి, పకడ్బందీగాపరీక్షలు నిర్వహించినట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించాలి

**చందుర్తి, ప్రభాతవార్త:** విద్యార్థులో కనీస సామర్థ్యాలను పెంపొందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించుటకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని, ఉపాధ్యాయులు నాణ్యమైన బోధనను అందిస్తూ పాఠశాల ప్రగతి, విద్యార్థుల హాజరు శాతం పెంచడంతోపాటు విద్యార్థుల సంఖ్య పెంచుటకు కృషి చేయాలని అన్నారు. ఉపాధ్యాయుల పాఠ్య ప్రణాళికలు, ప్రత్యక్ష బోధనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ, ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, భూజ్యోతి, మమత, స్వప్న తదితరులున్నారు.